RNI Reg-No.APTEL/2005/19204

ESTD : 1996

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Simultaneously published from Tirupati, Vijayawada, Visakhapatnam & Hyderabad

సంపుటి :21 సంచిక 177 తిరుపతి సంపాదకులు: కె.యస్.రంగశాయి శనివారం 27-6-2026 పేజీలు :8 వెల: 1-00

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠ మాసం, తిథి॥ త్రయోదశి రా॥12.28, అనూరాధ రా॥10.43, వర్జ్యం తె॥4.55ల, దుర్ముహూర్తం ఉ॥5.28-7.12, శుభ సమయం ఉ॥ 6.00-7.30, రాహుకాలం ఉ॥9.00-10.30, సూర్యోదయం ఉ॥ 5.30, సూర్యాస్తమయం సా॥ 6.32 గం॥

## పల్నాడు జిల్లాలో వరుస రోడ్డు ప్రమాదాలు

ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష

ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశం



**అమరావతి, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పల్నాడు జిల్లాలో వరుస రోడ్డు ప్రమాదాలపై ఉన్న తాధి కారులతో ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష నిర్వహిం చారు. శుక్రవారం కలెక్టర్, ఎస్పీలతో మంత్రి మాట్లాడారు. యాక్సిడెంట్ స్పాట్స్ గుర్తించి ముందు జాగ్రత్త మిగతా 2లో..

## ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ విప్లవం... ప్రజల జీవన ప్రమాణాల పెంపు

డిజిటల్ పురోగతితో ఆర్థిక సాధికారత... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడి

నెదర్లాండ్స్ క్వీన్ మాక్సిమాతో భేటీ... డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై చర్చ



**న్యూఢిల్లీ, జూన్ 26 (ఆర్ఎన్ఎ):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి (ఫైనాన్షియల్ హెల్త్), నెదర్లాండ్స్ రాణి అయిన క్వీన్ మాక్సిమా గురువారం న్యూఢిల్లీలో సమావేశమ య్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ఈ కీలక భేటీలో, భారతదేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థిక సేవలు సామాన్యులకు ఏ విధంగా మరింత సులభంగా, సరసమైన ధరల్లో అందుబాటులోకి వచ్చాయనే అంశంపై ప్రధానంగా చర్చలు జరిగాయి. ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సామాన్య పౌరుల జీవన ప్రమాణాలను ఏ విధంగా మారుస్తున్నాయో ఇద్దరు నేతలూ సుదీర్ఘంగా సమీక్షించారు. ధాని మోదీ తన (ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ సమావేశం గురించి వివరిస్తూ, ఆర్థిక సమ్మిళితంలో ప్రపంచవ్యాప్తంగా బలమైన గొంతుకగా ఉన్న క్వీన్ మాక్సిమాను కలవడం సంతోషంగా ఉందని తెలిపారు. భారతదేశంలో ఆధార్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ , ప్రధాన మంత్రి జన్-ధన్ యోజన వంటి డిజిటల్ పబ్లిక్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నడిచే డిజిటల్ విప్లవం.. ప్రజల జీవన ప్రమాణాల్ని ఏ విధంగా పెంచుతోందో వారు చర్చించారు. ఈ డిజిటల్ విధానాలు లక్షల మంది ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి, ఆర్థిక సాధికారత కల్పిస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. భారతదేశం సాధించిన ఈ సాంకేతిక, ఆర్థిక సమ్మిళిత అనుభవాలను ప్రపంచంలోని ఇతర భాగస్వామ్య దేశాలతో పంచుకోవడానికి భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు భారతదేశ మోడల్ ఒక ఖర్చు-తక్కువ, సులభతరమైన మార్గదర్శకంగా నిలుస్తుందని భారత ప్రభుత్వం పదేపదే తెలియజేస్తోంది. ఐక్యరాజ్యసమితి ఫైనాన్షియల్ హెల్త్ అడ్వకేట్‌గా తన మూడు రోజుల భారత పర్యటనలో భాగంగా క్వీన్ మాక్సిమా.. ముంబై, న్యూఢిల్లీలను సందర్శించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, భారతదేశం ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో అద్భుతమైన ప్రగతిని సాధించిందని ప్రశంసించారు. ఒకప్పుడు మిగతా 2లో..

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి
- అందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి
- క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలి
- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన



**అమరావతి, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారుల్ని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి భద్రత, దోమల నియంత్రణ చర్యలపై అధికారులతో చర్చించారు. ప్రజారోగ్య పరిరక్షణను ప్రతి గ్రామ పంచాయతీ అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా అన్ని పంచాయతీల్లోనూ బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలు తగిన మోతాదులో అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా మురుగు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవటం ద్వారా దోమల వ్యాప్తిని కట్టడి చేయగలుగుతామన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ, రోజు వారీ చెత్త సేకరణ శాస్త్రీయపద్ధతిలో నిర్వహించాలని, ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. "ఫ్రైడే -- డ్రైడే" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి మురుగునీటి నిల్వలను తొలగించే ఏర్పాటు చేయాలన్నారు. సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులు, మైక్ అనౌన్స్?మెంట్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఇచ్చే తాగునీటి నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థపై పర్యవేక్షణ ఉండాలని పైపు లైన్లలో లీకేజీలు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.జారోగ్య పరిరక్షణను ప్రతి గ్రామ పంచాయతీ అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలి. క్రమం తప్పకుండా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి, అన్ని పంచాయతీల్లోనూ బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలు తగిన మోతాదులో అందుబాటులో ఉంచాలి. ముఖ్యంగా వర్షపు నీరు, మురుగునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవటం ద్వారా దోమల వ్యాప్తిని కట్టడి చేయాలి. శుభ్రత పాటించాలని సూచించారు.

## ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

■విద్యాశాఖ అధికారులను ఆదేశించిన మంత్రి లోకేశ్



**అమరావతి, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణకు అధ్యయనం చేయాలని మంత్రి లోకేశ్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. నిరుద్యోగ యువతకు ఉపయోగపడేటట్లు రూపొందించిన నైపుణ్యం పోర్టల్‌ను జులైలో ఆవిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఇందులో నమోదైన ప్రతి ఒక్కరికీ ఆన్‌లైన్ మిగతా 2లో..

## అమరావతిలో డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్

- డ్రోన్ కార్పొరేషన్, ఎయిర్‌బౌండ్ సంస్థతో ఒప్పందం... కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

- డ్రోన్ ఆవిష్కరణల రంగంలో సరికొత్త అవకాశాలు



**న్యూఢిల్లీ, జూన్ 26 (ఆర్ఎన్ఎ):**ప్రస్తుతం డ్రోన్ సేవలు అత్యంత వేగంగా విస్తరిస్తున్నాయి. వ్యవసాయం, వైద్యం, ఈ-కామర్స్, డెలివరీలు, శాంతిభద్రత పరిరక్షణలో వీటిని విస్తృతంగా వాడుతున్నారు. తాజాగా రాజధాని అమరావతిలో డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రాజధాని ప్రాంతమైన అమరావతి అంతటా డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ డ్రోన్ కార్పొరేషన్, ఎయిర్ బౌండ్ సంస్థతో అవగాహన ఒప్పందం చేసుకుంది. గురువారం దిల్లీలోని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ గీతాంజలి శర్మ, ఎయిర్‌బౌండ్ వ్యవస్థాపకుడు నమన్ పుష్ప్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. అమరావతి, విజయవాడ, గుంటూరులను కలుపుతూ డ్రోన్ కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. ఇందుకుగానూ ఎయిర్‌బౌండ్ సంస్థ లాజిస్టిక్స్, ఈ-కామర్స్, హెల్త్‌కేర్ రంగాల్లోని భాగస్వాములతో కలిసి పనిచేయనుంది. వచ్చే ఏడాది రోజుకు 10 వేల డ్రోన్ ఫ్లైట్స్ నిర్వహించే లక్ష్యంతో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ పని చేస్తోంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ స్వదేశీ సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకుని, అతిపెద్ద డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్‌ను నిర్మించనున్నామని తెలిపారు. దీని వల్ల కనెక్టివిటీతో పాటు ఉద్యోగాలను కల్పించవచ్చని ఆంధ్రప్రదేశ్ నిరూపించనుందన్నారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ఎయిర్‌బౌండ్ సంస్థ ఒక కొత్త డెలివరీ విధానాన్ని ఆరంభించడమే కాకుండా, కొత్త లాజిస్టిక్స్ వ్యవస్థకు పునాది వేస్తోందని పేర్కొన్నారు.అమరావతి రాజధాని ప్రాంతంలో డ్రోన్ డెలివరీ మిగతా 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో మూడ్రోజుల పాటు భారీ వర్షాలు

- వాతావరణశాఖ భారీ రెయిన్ అలర్ట్ జారీ
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ



**అమరావతి, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నైరుతి రుతుపవనాలు ఏపీలో విస్తరిస్తున్నాయి. దీని ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో భారీ వానలు పడగా.. అమరావతి వాతావరణ కేంద్రం భారీ వర్షసూచన జారీ చేసింది. జూన్ 26వ తేదీన అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పోలవరం, పశ్చిమగోదావరి, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇక మిగతా జిల్లాల్లో కూడా పిడుగులతో కూడిన వానలు కురిసే అవకాశముందని, పొలాల్లో ఉండే కూలీలు, రైతులు, పుశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. వర్షాలు పడే సమయంలో సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని పేర్కొంది.ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. నేడు ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. గడిచిన 24 గంటల్లో మిగతా 2లో..

## అయోధ్య విరాళాలు దుర్వినియోగంలో 8 మంది అరెస్ట్



**న్యూఢిల్లీ, జూన్ 26 (ఆర్ఎన్ఎ):** యోధ్యలోని రామమందిరానికి వచ్చిన విరాళాలను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యుడు కృష్ణ మోహన్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గురువారం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఎఫ్ఐఆర్‌లో పేర్లున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి వివరాలను రాబట్టేందుకు విచారణ చేపడుతున్నారు. ఈ మేరకు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. మరోవైపు, రామాలయ విరాళాల దుర్వినియోగం కేసులో సిట్ దర్యాప్తు అంత సంతృప్తిగా లేదని అయోధ్య ఆలయ పూజారులు అసహనం వ్యక్తం చేశారు.అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగంపై ఏర్పాటైన సిట్ రెండు రోజుల క్రితం తమ ప్రాథమిక నివేదికను ఉత్తర్‌ప్రదేశ్ సర్కారుకు సమర్పించింది. నిందితులపై కఠినమైన చర్యలకు సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో ఎనిమిది మందిపై పోలీసులు మిగతా 2లో..

## పాస్‌పోర్ట్, ఆధార్‌ను ధ్రువీకరణ పత్రాలుగా గుర్తించాలి

- కేంద్ర విదేశాంగశాఖ ప్రకటన సరైంది కాదు... కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ, జూన్ 26 (ఆర్ఎన్ఎ):** పాస్‌పోర్ట్ అనేది పౌరసత్వాన్ని నిర్ధరించే పత్రం కాదని కేంద్ర విదేశాంగశాఖ చేసిన ప్రకటనపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందించారు. కేంద్రం చెబుతున్న విధానం చట్టపరంగా ఒక విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తోందని ఆయన విమర్శించారు. పాస్‌పోర్ట్ పౌరసత్వానికి రుజువు కాదని, ఆధార్ కూడా పౌరసత్వాన్ని నిర్ధరించదని చెబితే, సాధారణ భారతీయుడు తన పౌరసత్వాన్ని ఎలా నిరూపించుకోవాలని ఆయన ప్రశ్నించారు. ఆ అంశంపై ఉన్న అయోమయాన్ని తొలగించేందుకు చట్టాల్లో సవరణలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన 'పాస్‌పోర్ట్ సేవా దివస్' సందర్భంగా భారత పాస్‌పోర్ట్ ప్రధానంగా విదేశీ ప్రయాణానికి ఉపయోగించే పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి ధ్రువీకరణ పత్రం కాదని స్పష్టం చేసింది. ఆ ప్రకటన అనంతరం సామాజిక మాధ్యమాలు, రాజకీయ వర్గాల్లో చర్చ ప్రారంభమైంది. దీనిపై శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పందించిన శశి థరూర్, కేంద్రం వైఖరిని ప్రశ్నిస్తూ పోస్టు చేశారు. ఇదిలా ఉండగా, ఆధార్ కార్డుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ఆయన ప్రస్తావించారు. ఆధార్ అనేది వ్యక్తి గుర్తింపు, నివాసానికి సంబంధించిన పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి ఆధారం కాదని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని గుర్తు చేశారు. దీంతో ప్రస్తుతం ఉన్న చట్టాల ప్రకారం కోట్లాది మంది భారతీయులు ఒక విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.

అయితే ఆ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆయన కొన్ని సూచనలు కూడా చేశారు. చట్టాల్లో మార్పులు చేసి, ప్రభుత్వం రద్దు చేయనంత వరకు చెల్లుబాటులో ఉన్న భారత పాస్‌పోర్ట్ లేదా సాధారణ ఆధార్ కార్డును భారత పౌరసత్వానికి తుది ఆధారంగా గుర్తించాలని సూచించారు. అలాగే, భారతీయులు, నివాసితులకు ప్రత్యేక రంగు లేదా ప్రత్యేక గుర్తింపుతో ఉండే ఆధార్ కార్డులను యూనిక్ మిగతా 2లో..

## సర్ ప్రక్రియకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు

- ఎన్నికల సంఘం కీలక ప్రకటన




**న్యూఢిల్లీ, జూన్ 26 (ఆర్ఎన్ఎ):** తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో పాస్‌పోర్ట్ పాత్రపై కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఒక ముఖ్యమైన వివరణ ఇచ్చింది. ఓటర్ల జాబితాలో పేరు నమోదు మిగతా 2లో..

మిమ్మల్ని బలవంతులుగా చేసే ప్రతీ ఆశయాన్ని స్వీకరించండి. బలహీనపరిచే ప్రతీ ఆలోచననూ తిరస్కరించండి. మనస్సు ఎంత నిర్మలమైతే, దాన్ని నిగ్రహించడం అంత సులభమౌతుంది.

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# వెనిజువెలా విలయం !

పర్యావరణ విధ్వంసం కూడా భూకంపాలకు కారణమై ఉండొచ్చని నిపుణులు కొందరు అభిప్రాయ పడుతున్నారు. జపాన్ భూకంపాలకు నిలయం. అయితే ఇప్పుడు వెనిజువెలాలో జరిగిన భూకంప విలయం అంతా ఇంతా కాదు. ఏకకాలంలో పలు దేశాల్లో భూకంపాలు ఆందోళనకు గురిచేశాయి. ఇవి మానవులకు హెచ్చరిక కావాలి. వెనెజువెలాలో సంభవించిన రెండు భారీ భూకంపాలు అక్కడి ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. ఒక్క నిమిషం వ్యవధిలో రెండు తీవ్ర భూకంపాలు రావడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయి. ఇకపోతే లాటిన్ అమెరికా దేశం వెనిజువెలాలో సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ విలయంలో మృతులు అంతకంత కూ పెరుగుతుండగా గల్లంతైన వారి సంఖ్య వేలల్లో ఉండటం విచారకరం. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 235 మంది బలైనట్లు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4300 మంది గాయపడి నట్లు తెలిపింది. భవన శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకున్నట్లు పేర్కొంది. ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40వేల మంది జాడ తెలియరాలేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వెనెజువెలా రాజధాని కారకాస్ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఈ భూప్రకంపనలు సంభవించాయి. అయితే, అత్యంత తీవ్రంగా ప్రభావితమైన లా గువేరాలో మాత్రం పరిస్థితి దయనీయంగా ఉంది. భూకంపం ధాటికి ఈ తీర నగరం అతలాకుతలమైంది.ఇక్కడ 100కు పైగా భవనాలు నేలమట్టమైనట్లు సహాయక చర్యల్లో పాల్గొన్న ఐరాస ప్రతినిధులు వెల్లడించారు. వీటి కింద చిక్కుకున్నవారిని గుర్తించడం కూడా కష్టతరంగా మారిందని పేర్కొన్నారు. శిథిలాలను తొలగించడానికి చాలా సమయం పడుతోందని తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా శిథిలాల దిబ్బగా మారినట్లు తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ వెల్లడించారు. భూకంపం నేపథ్యంలో సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని ఐరాస ప్రతినిధులు వెనిజువెలా ప్రభుత్వాన్ని కోరారు. సోషల్ మీడియాతో ప్రజలు కీలక సమాచారాన్ని వేగంగా తెలుసుకోగలుగుతారని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వెనిజువెలా పౌరులకు 'ఎక్స్' అందుబాటులోకి వచ్చింది. 2024లో మదురో అధికారంలో ఉన్నప్పుడు ఈ మైక్రోబ్లాగింగ్ సైట్‌ను నిషేధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ క్లిష్ట సమయంలో వెనిజువెలాను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకు వస్తున్నాయి. 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని అందిస్తామని అమెరికా ప్రకటించింది. దీన్ని తరలించేందుకు ఇప్పటికే రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసింది. స్పెయిన్,జర్మనీ,ఫ్రాన్స్, స్విట్జర్లాండ్,నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ వంటి దేశాలు కూడా సహాయక సిబ్బంది, వైద్య సిబ్బంది, మానవతా సాయం అందించేందుకు సిద్ధమయ్యాయి. ఈ భూకంపాల ప్రభావం భారత్‌పై కూడా తీవ్రంగా పడనుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల వాణిజ్యపరంగా ఆదేశంతో పలు ఒప్పందాలు జరిగాయి. ఇప్పుడు దెబ్బతిన్న వెనిజువెలాతో మనకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో వెనిజువెలా నుంచి భారత్ చమురు దిగుమతులను గణనీయంగా పెంచింది. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో భారత చమురు శుద్ధి సంస్థలు ఇటీవల వెనిజువెలా నుంచి ముడి చమురు కొనుగోళ్లను పెంచాయి. ఏప్రిల్, మే నెలల్లో భారత్‌కు ప్రధాన చమురు సరఫరాదారుల్లో ఒకటిగా వెనిజువెలా ఎదిగింది. ఈ పరిస్థితుల్లో భూకంపం వల్ల అక్కడి ఎగుమతి వ్యవస్థకు అంతరాయం కలిగితే భారత్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భూకంపం కారణంగా వెనెజువెలా నౌకాశ్రయాల కార్యకలాపాలు దెబ్బతినడం, విద్యుత్ అంతరాయాలు, రవాణా వ్యవస్థలో సమస్యలు, అత్యవసర ఆంక్షలు అమలులోకి రావడం వల్ల చమురు ట్యాంకర్ల రాకపోకలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీంతో సరుకు రవాణా ఖర్చులు, బీమా ప్రీమియంలు, నౌకల నిరీక్షణ వ్యయాలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ విదేశ్‌కు వెనెజువెలా చమురు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు ఉన్నాయి. భూకంప ప్రభావం ఎక్కువకాలం కొనసాగితే ఆ పెట్టుబడుల నిర్వహణ, ఉత్పత్తి కార్యకలాపాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే వెనిజువెలా కోలుకుంటేనే మళ్లీ వ్యాపార కార్యకలాపాలు ముమ్మరం కానున్నాయి. అందువల్ల అప్పటి వరకు భారత్ వ్యాపారాలకు దెబ్బగానే భావించాలి.


## దక్షిణ రైల్వే

చెన్నై విభాగం

టెండర్ నెం. M-TRD-29-IS-IT-25-26-26R3, 283 తేదీ: 22.06.2026

టెండర్ నెం. M-TRD-29-I-OT-2026-27-03R, 6R2 తేదీ: 22.06.2026

భారత రాష్ట్రపతి తరఫున, దక్షిణ రైల్వే, చెన్నై డివిజన్, చెన్నై-3 లోని డివిజనల్ రైల్వే మేనేజర్ / ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్ శాఖ క్రింది పనుల కోసం అనుభవజ్ఞులైన కాంట్రాక్టర్ల నుండి ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానిస్తున్నది. మరిన్ని వివరాల కోసం WWW.IREPS.GOV.IN ను సందర్శించండి.

| క్రమ సంఖ్య | టెండర్ నం. / పనుల వివరణ | విలువ (రూ.) | ముగింపు తేదీ / సమయం |
|---|---|---|---|
| 1 | టెండర్ నం. M-TRD-29-I-OT-25-26-26R3<br>చెన్నై డివిజన్‌లోని AJJ-JTJ సెక్షన్‌లో కెట్టండపట్టి (KDY) వద్ద అప్ లూప్ లైన్ ఏర్పాటుకు సంబంధించి ప్రస్తుతం ఉన్న OHE ఏర్పాట్లలో మార్పులు చేయడం. | 8598670.30 | 13.07.2026 మధ్యాహ్నం 15.00 గంటలకు |
| 2 | టెండర్ నం. M-TRD-29-I-OT-25-26-28R3<br>చెన్నై డివిజన్‌లోని MAS-RU మరియు AJJ-JTJ సెక్షన్లలో ప్రస్తుతం ఉన్న 65 చ.మి.మీ బలహీనమైన క్యాటెనరీ వైర్‌ను మార్చడం. | 23014130.00 | 13.07.2026 మధ్యాహ్నం 15.00 గంటలకు |
| 3 | టెండర్ నం. M-TRD-29-I-OT-2026-27-03R<br>అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద FOB (ఫుట్ ఓవర్ బ్రిడ్జ్) ఏర్పాటు కోసం చెన్నై డివిజన్‌లో ప్రస్తుతం ఉన్న OHE ఏర్పాట్లలో మార్పులు చేయడం. | 7029612.62 | 13.07.2026 మధ్యాహ్నం 15.00 గంటలకు |
| 4 | టెండర్ నం. M-TRD-29-I-OT-2026-27-6R2<br>చెన్నై డివిజన్‌లోని ఉపనగరేతర సెక్షన్లలో సిల్వర్ బ్రేజ్ / కోడల్ జీవితకాలం పూర్తయిన కాంటాక్ట్ వైర్లను తొలగించడం ద్వారా ప్రస్తుతం ఉన్న OHE వ్యవస్థను మెరుగుపరచడం. | 29438631.00 | 13.07.2026 మధ్యాహ్నం 15.00 గంటలకు |

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్ శాఖ, చెన్నై – 3


# మొదటి పేజీ తరువాయి

## పల్నాడు జిల్లాలో వరుస రోడ్డు ప్రమాదాలు

చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తూ నష్ట నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వాహనం పాడైనా, ఏదైనా కారణం చేత రోడ్డు మీద ఆగిపోతే వెనక వచ్చే వాహనాలకు ఆ విషయం తెలిసేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీకి దిశానిర్దేశర చేశారు. పల్నాడు జిల్లా మాచర్ల నగరవనం వద్ద రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందటం పట్ల మంత్రి గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్య వివరాలు తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. పల్నాడు జిల్లా మాచర్ల సమీపంలోని నగరవనం వద్ద లారీ, తుఫాను వాహనం ఢీకొనడంతో నలుగురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. వేగంగా వెళ్తున్న కారు ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి గురైన బాధితులు హైదరాబాద్‌కు చెందిన వారుగా పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నుంచి పామూరు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మాచర్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

కేవలం బ్యాంకింగ్ సేవలు అందించడం పైనే దృష్టి ఉండగా, ఇప్పుడు ఈ సాంకేతికతను ఉపయోగించి ప్రజల వాస్తవ ఆర్థిక ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరచాలన్నది ప్రధాన అంశంగా మారిందని ఆమె అన్నారు. ముంబై పర్యటనలో క్వీన్ మాక్సిమా కొందరు సాధారణ ప్రజలు, నర్సులు, యువతతో ముఖాముఖి చర్చలు జరిపారు. వారు తమ ఆర్థిక నిర్వహణ, బడ్జెటింగ్, పొదుపు కోసం డిజిటల్ యాప్‌లను ఎలా ఉపయోగిస్తున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలను ఉచితంగా అందించే 'జన్ ధన్' పథకం లబ్ధిదారులతో కూడా ఆమె ముచ్చటించి వారి సాధక బాధకాలను విన్నారు. డిజిటల్ చెల్లింపులు, సబ్సిడీల నేరు బదిలీ వంటి కార్యక్రమాలతో భారతదేశం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. భవిష్యత్తులో అందరికీ సురక్షితమైన, అనుకూలమైన ఆర్థిక వ్యవస్థను సృష్టించడంలో క్వీన్ మాక్సిమా, ప్రధాని మోదీ మధ్య జరిగిన ఈ చర్చలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

## ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

స్కిల్ కార్డు జారీ చేయాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని నైపుణ్య విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు దేశంలోనే ఒక నమూనాగా నైపుణ్య వర్సిటీల చట్టం ఉండాలని సూచించారు.ఉండవల్లి నివాసంలో పాఠశాల, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి – శిక్షణ శాఖలపై మంత్రి లోకేశ్? సమీక్ష నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రణకు ఇతర రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, అభ్యసన ఫలితాలపై దృష్టి సారించాలన్నారు. అమరావతిలో రాష్ట్ర కేంద్రీయ గ్రంథాలయంతో పాటు విశాఖలో జిల్లా కేంద్రీయ గ్రంథాలయం, మంగళగిరిలో స్కిల్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. ఇందుకు సంబంధించిన భవన నమూనాలను మంత్రి పరిశీలించారు. వచ్చే నెలలో అమరావతిలో రాష్ట్ర కేంద్రీయ గ్రంథాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని లోకేశ్? తెలిపారు.విశ్వవిద్యాలయాల అధ్యాపక పోస్టుల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. వర్సిటీల్లో 1,523 అధ్యాపక పోస్టులకు లక్షా 89 వేల 316 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వివరించారు. ప్రతి దరఖాస్తు డేటాను పరిశీలించాలని స్పష్టం చేశారు. వర్సిటీ యూనిట్‌గా నియామకాలు చేపడుతున్నందున సెలక్షన్ కమిటీల ఎంపికకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని తెలిపారు. పీఎం సేతు పథకం కింద రాష్ట్రానికి ఐదు క్లస్టర్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇందులో ఉక్కు, నౌకల నిర్మాణం, పెట్రోకెమికల్ క్లస్టర్ ఏర్పాటుకు అర్సెలర్ మిట్టల్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు.

## అమరావతిలో డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్

నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు ఏపీ డ్రోన్ కార్పొరేషన్, ఎయిర్‌బౌండ్ మధ్య జరిగిన అవగాహన ఒప్పంద సంతకం కార్యక్రమాన్ని వీక్షించడం సంతోషంగా ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ 'డిజిటల్ ఇండియా' దార్శనికత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాంకేతికత ఆధారిత పాలన స్ఫూర్తితో, ఏపీ డ్రోన్ ఆవిష్కరణల రంగంలో సరికొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటోంది" అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎయిర్‌బౌండ్ వ్యవస్థాపకుడు, సీఈవో నమన్ పుష్ప్ మాట్లాడుతూ డ్రోన్ డెలివరీ వస్తు రవాణా వ్యవస్థ స్వరూపాన్నే మారుస్తుందని తెలిపారు. 20 టన్నుల ట్రక్ సామర్థ్యంతో డ్రోన్లు ఒక్కో ప్యాకేజీని ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి సులభంగా చేరవేసే నెట్‌వర్క్‌ను నిర్మించడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో మూడ్రోజుల పాటు భారీ వర్షాలు

పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లిలో 5.2 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదవ్వగా.. కృష్ణా జిల్లా గుడివాడలో 3.5 సె.మీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురంలో 3.5 సె.మీ, పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో 3.3 సె.మీ, ఏలూరు జిల్లా భీమడోలులో 3 సె.మీల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది. ఇక ఏలూరు జిల్లా కైకలూరులో 2.9 సెంటీమీటర్లు, విజయనగరంలో 2.7 సె.మీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా అమలాపురంలో 2.6 సె.మీ, ఎన్టీఆర్ జిల్లా పాలేరు బ్రిడ్జి 2.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక రాయలసీమలో రాబోయే మూడ్రోజుల పాటు భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ఈదురుగాలులు 40–50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయిని తెలిపింది. ఇక కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురవనుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగనుంది. ఏపీపై కూడా ఎల్‌నివో ప్రభావం ఉంటుందని, పంటల సాగు విషయంలో ప్రత్యామ్నాయలను ఎంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అటు తెలంగాణలో రాబోయే మూడ్రోజుల పాటు భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. జూన్ 26,278వ తేదీల్లో మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని అంచనా వేసింది. ఇక జూన్ 27,28వ తేదీల్లో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో భారీ వానలు కురుస్తాయని తటిపింది. ఇక జూన్ 28,29వ తేదీల విషయానికొస్తే.. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని హెచ్చరించింది. పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరిక జారీ చేసింది.

## అయోధ్య విరాళాలు దుర్వినియోగంలో 8 మంది అరెస్ట్

ఎఫ్ఐఆర్ నమోదు చేసి, వారిని అరెస్ట్ చేశారు. ఈ అరెస్టైన వ్యక్తుల్లో శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్‌రాయ్ డ్రైవర్ కూడా ఉన్నాడు. "అవినాశ్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుశ్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామశంకర్ మిశ్రా, సుభాశ్ శ్రీవాస్తవ, రామశంకర్ యాదవ్‌లపై ఎఫ్ఐఆర్‌లో నమోదైంది. వీరంతా ఆలయానికి వచ్చిన విరాళాలు, విలువైన వస్తువులను లెక్కించే ప్రక్రియలో పాలుపంచుకున్నారు. గురువారం రాత్రి ఈ ఎనిమిది మందిని అరెస్టు చేశాం. తదుపరి విచారణ కొనసాగుతోంది. నిందితులందర్నీ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం" అని పోలీస్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. రామమందిర విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలపై ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్ నమోదైన నేపథ్యంలో అయోధ్య పూజారులు కీలక వ్యాఖ్యలు చేశారు. కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని వమ్ము చేసిన వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహా రాన్ని త్వరగా, పారదర్శకంగా ముగించాలని కోరుతున్నారు.సిట్ దర్యాప్తు తీరుపై ఆధ్యాత్మిక ప్రవచనకర్త కర్పత్రి మహారాజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సిట్ దర్యాప్తుతో తాను సంతృప్తి చెందలేదన్నారు. బాధితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్‌ను కోరారు. నిందితులను అయోధ్య విడిచి వెళ్లేలా చేయాలని డిమాండ్ చేశారు. "సిట్ నివేదిక సమర్పించిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ ఎఫ్ఐఆర్‌లో ఎనిమిది మంది పేర్లు ఉన్నాయి. ఈ కేసు తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఒకవేళ ఎవరైనా దోషులుగా తేలితే వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తును వేగంగా పూర్తి చేయాలి. నిందితులపై తీసుకునే చర్యలు రాబోయే శతాబ్దాల పాటు గుర్తుండిపోవాలి" అని కర్పత్రి మహారాజ్ పేర్కొన్నారు.

## పాస్‌పోర్ట్, ఆధార్‌ను ధ్రువీకరణ పత్రాలుగా గుర్తించాలి

ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా జారీ చేయాలని ప్రతిపాదించారు. ఈ విధంగా భారతీయ పౌరులు, పౌరులు కాని వారిని స్పష్టంగా వేరు చేయవచ్చని శశి థరూర్ అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత సాధారణ ఆధార్ కార్డు లేదా చెల్లుబాటులో ఉన్న భారత పాస్‌పోర్ట్‌ను పౌరసత్వ ధ్రువీకరణ పత్రంగా ప్రభుత్వం గుర్తించవచ్చని చెప్పారు. దీంతో ఎన్నికల జాబితాల సవరణలు వంటి ప్రక్రియల్లో అనవసర వివాదాలు తగ్గుతాయని, పరిపాలనా ప్రక్రియలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. "ఈ రెండు పత్రాల్లో ఏదో ఒకటి ఉంటే భారత పౌరుడిగా గుర్తించే విధానాన్ని అమలు చేస్తే, పౌరసత్వంపై అనవసర చర్చలకు ముగింపు పడుతుంది. ప్రజలకు కూడా తమ గుర్తింపు విషయంలో పూర్తి చట్టపరమైన స్పష్టత లభిస్తుంది" అని శశి థరూర్ తన పోస్టులో పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం నిర్వహించిన సమావేశంలో భారత పాస్‌పోర్ట్ ప్రధానంగా ప్రయాణ పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి తుది ఆధారం కాదని వెల్లడించింది. అనంతరం గురువారం కూడా ఆ అంశంపై మరోసారి స్పష్టత ఇచ్చింది. ఇటీవల లేదా గత 12 ఏళ్లలో పాస్‌పోర్ట్‌ను పౌరసత్వ ధ్రువీకరణ పత్రంగా ఎప్పుడూ ప్రకటించలేదని తెలిపింది. దీనికి ఆధారంగా పాస్‌పోర్ట్ చట్టం–1967లోని సెక్షన్–20ను కేంద్రం ప్రస్తావించింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే భారత పౌరుడు కాని వ్యక్తికీ కూడా కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్ట్ లేదా ప్రయాణ పత్రాన్ని జారీ చేయవచ్చని ఆ సెక్షన్‌లో స్పష్టంగా పేర్కొన్నట్లు వెల్లడించింది. కేంద్రం వివరణ, శశి థరూర్ వ్యాఖ్యలతో పాస్‌పోర్ట్, ఆధార్, పౌరసత్వ ధ్రువీకరణకు సంబంధించిన అంశం ఇప్పుడు రాజకీయంగా, చట్టపరంగా మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## సర్ ప్రక్రియకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు

చేసుకోవాలన్న లేదా ప్రస్తుతం వివరాలను సవరించుకోవాలన్నా అవసరమైన 12 రకాల ధృవీకరణ పత్రాలలో పాస్‌పోర్ట్ కూడా ఒకటిగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ వివరణ సాధారణ ఓటర్లకు, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఎంతో ఊరటనిచ్చే అంశం. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 1967 పాస్‌పోర్ట్ చట్టాన్ని ఉటంకిస్తూ, పాస్‌పోర్ట్ అనేది కేవలం ప్రయాణ పత్రమే కానీ, అది పౌరసత్వానికి నిరూపణ కాదని పేర్కొంది. ఈ ప్రకటన సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. పాస్‌పోర్ట్ ఉన్నప్పటికీ పౌరసత్వం విషయంలో సమస్యలు వస్తాయా? ఓటర్ల జాబితాలో పాస్‌పోర్ట్ ఆధారంగా పేరు నమోదు చేయడం సాధ్యం కాదా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమయ్యాయి. దీంతో ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. ఎన్నికల సంఘం అధికారుల ప్రకారం, ఓటర్ల జాబితాలో ఒక వ్యక్తి పేరు చేర్చడానికి ఆ వ్యక్తి భారతీయ పౌరుడై ఉండటం, నిర్ణీత వయసు కలిగి ఉండటం ప్రాథమిక సూత్రం. దీనిని నిరూపించడానికి ఓటరు నమోదు అధికారి కొన్ని పత్రాలను పరిశీలిస్తారు. ఈ పత్రాల జాబితాలో పాస్‌పోర్ట్ ఎప్పటి నుంచో ఉంది. అది అలాగే కొనసాగుతుంది. " పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి గుర్తింపును, నివాసాన్ని ధృవీకరించే కీలక పత్రం. ఇందులో ఎలాంటి మార్పు లేదు" అని ఒక ఉన్నతాధికారి స్పష్టం చేశారు. గతంలో బిహార్‌లో జరిగిన సా×=, అసోంలో జరిగిన ప్రత్యేక సవరణలు, ఆ తర్వాత జరిగిన వివిధ దశల ఓటర్ల జాబితా సవరణలలో కూడా పాస్‌పోర్ట్‌ను ఒక ప్రామాణిక పత్రంగానే పరిగణించారు. గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి కొత్త విధానాన్ని తీసుకురాలేదని, పాత పద్ధతులే అమల్లో ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అంటే దశాబ్ద కాలంగా పాస్‌పోర్ట్ అనేది ఓటరుగా నమోదు కావడానికి ఒక నమ్మదగిన ఆధారంగా ఉంటూ వస్తోంది. చట్టపరంగా చూస్తే పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి భారత వెలుపలికి వెళ్లడానికి లేదా తిరిగి రావడానికి ఇచ్చే ప్రయాణ పత్రం. అయితే ఓటర్ల జాబితా తయారీ సమయంలో , సదరు వ్యక్తి వివరాలను సరిచూడటానికి అధికారులు కోరే 12 పత్రాలలో ఇది ఒకటి. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ దరఖాస్తుదారు సమర్పించిన ఈ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఓటు హక్కుపై నిర్ణయం తీసుకుంటారు.


Arcil

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (ఆర్సిల్)
వివిధ ఆర్సిల్ ట్రస్టులకు ట్రస్టీగా వ్యవహరిస్తున్న హోదాలో
ఆర్సిల్ కార్యాలయం: ది రూబీ, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (పశ్చిమ), ముంబై-400 028
వెబ్‌సైట్: HTTPS://AUCTION.ARCIL.CO.IN; CIN-U65999MH2002PLC134884

**ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణ మరియు సెక్యూరిటీ ఆసక్తుల అమలు చట్టం, 2002 (SARFAESI చట్టం) మరియు సెక్యూరిటీ ఆసక్తుల (అమలు) నియమాలు, 2002లోని నియమాలు 6, 8 & 9ల క్రింద అధికారాలను ఉపయోగించి ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా అమ్మకం కోసం ప్రజా ప్రకటన. సెక్యూరిటీ ఆసక్తుల (అమలు) నియమాలు, 2002లోని నియమాలు 6, 8 & 9లతో కలిపి చదవాలి.**

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) / హామీదారు(లు) / తనఖాదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, వివిధ ఆర్సిల్ ట్రస్టులకు ("ARCIL") ట్రస్టీ హోదాలో వ్యవహరిస్తున్న అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్‌కు (రిజిస్టర్డ్ అసైన్‌మెంట్ అగ్రిమెంట్ల ద్వారా ఆర్థిక ఆస్తి అప్పగింతకు అనుగుణంగా) తనఖా/చార్జ్ చేయబడిన, క్రింద వివరించబడిన స్థిరాస్తి(లు)ను, బకాయి ఉన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైనవాటితో పాటుగా వసూలు చేయడం కోసం, క్రింద వివరించిన విధంగా, ఆన్‌లైన్ ఇ-వేలం పద్ధతిలో "యథాతథంగా", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏది ఉంటే అది" మరియు "ఎటువంటి ఆధారం లేకుండా" అనే ప్రాతిపదికన అమ్మడం జరుగుతుంది. ఈ అమ్మకం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) నియమాలు, 2002లోని నియమాలు 6, 8 మరియు 9లతో కలిపి చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") యొక్క నిబంధనల ప్రకారం జరుగుతుంది. ("నియమాలు").

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత/లు / హామీదారు/లు / తాకట్టుదారు/లు | రుణ ఖాతా సంఖ్య & విక్రయిస్తున్న బ్యాంకు | ట్రస్ట్ పేరు | 15-03-2022 తేదీన జారీ చేసిన సర్ఫేసి నోటీసు ప్రకారం బకాయి మొత్తం | స్వాధీన రకం మరియు తేదీ / తనిఖీ తేదీ / ఆస్తి రకం మరియు ప్రాంతం | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) / రిజర్వ్ ధర / ఈ-వేలం తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|
| రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి ఆర్ ప్రతాప్ సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి ఆర్ నిర్మల హామీదారు: శ్రీ/శ్రీమతి | LP0000000072264 వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (VHFC) | ఆర్సిల్-ట్రస్ట్-2025-018 | 11-03-2023 నాటికి రూ. 966598/-. + దానిపై అదనపు వడ్డీ + న్యాయ ఖర్చులు. | భౌతిక తేదీ 13-05-2024<br>అభ్యర్థన మేరకు ఏర్పాటు చేయబడుతుంది<br>1840 చ.అ. లేదా 204.44 చ.గజాల్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం | రూ.244900 /- (రెండు లక్షల నలభై నాలుగు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే)<br>రూ.2449000 /-(ఇరవై నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)<br>29-07-2026 సాయంత్రం 5:30 గంటలకు |

వేలం వేయబడుతున్న భద్రపరచబడిన ఆస్తి యొక్క వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు ఉప-జిల్లా, తవనంపల్లు మండలం, ఈచనేరి రెవెన్యూ, ఈచనేరి గ్రామకంటం సర్వే నెం.268/1, ఇంటితో కూడిన స్థలం, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్, 517129 చిరునామాలో ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్సెల్,
తూర్పు-పడమర 46 అడుగులు లేదా 14.03 మీటర్లు; ఉత్తర-దక్షిణ 40 అడుగులు లేదా 12.2 మీటర్లు; 1840 చ.అ. లేదా 204.44 చ.గజాల విస్తీర్ణం గల, పూర్తిగా మరియు దానిలో నిర్మించబడిన ఖాళీ స్థలం భవనం డోర్ నెం. 1-8, కొండ్రజుకలువ గ్రామ పంచాయతీ యొక్క ఆస్తి పన్ను అసెస్మెంట్ నెం.255 మరియు ఆ భవనం
ఈ క్రింది విధంగా:
తూర్పు – పి. నీరజ గారి ఇల్లు
పడమర – రాజా వీధి
ఉత్తరం – ఎం. జగన్నాధయ్య గారి ఖాళీ స్థలం
దక్షిణం – ఎ. శంకరయ్య గారి ఇల్లు

| | | | |
|---|---|---|---|
| ARCIL కు తెలిసిన పెండింగ్ వ్యాజ్యాలు | లేదు | ARCILకు తెలిసిన భారాలు/బకాయిలు | లేదు |
| బిడ్ సమర్పించడానికి చివరి తేదీ | అదే రోజు వేలానికి 2 గంటల ముందు | బిడ్ పెంపు మొత్తం: | బిడ్ పత్రంలో పేర్కొన్న విధంగా |
| డిమాండ్ డ్రాఫ్ట్ ఈ పేరు మీద తయారు చేయాలి పేరు మీద: | ఆర్సిల్-ట్రస్ట్-2025-018 | సమాన విలువకు చెల్లించబడుతుంది | |
| RTGS వివరాలు | ఆర్సిల్-ట్రస్ట్-2025-018, ట్రస్ట్ ఖాతా నెం: 57500001745590, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: కమలా మిల్ ఎక్స్‌టెన్షన్ సెంటర్, ముంబై, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: HDFC0000542 | | |
| సంప్రదించవలసిన వ్యక్తి పేరు మరియు నంబర్ | ARPIT CHOUDHARY ARPIT.CHOUDHARY@VASTUHFC.COM; | | |

నిబంధనలు మరియు షరతులు:
1. ఈ వేలం అమ్మకం HTTPS://AUCTION.ARCIL.CO.IN వెబ్‌సైట్ ద్వారా ఇ-వేలం పద్ధతిలో, బిడ్ పత్రంలోని నిబంధనలు మరియు షరతులకు అనుగుణంగా, మరియు అందులో పేర్కొన్న విధానం ప్రకారం నిర్వహించబడుతోంది.
2. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ అవ్వడం, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి అధీకృత అధికారి ("AO")/ ARCIL బాధ్యత వహించరు.
3. వేలం యొక్క ఏ దశలోనైనా, AO ఎటువంటి కారణం చెప్పకుండా మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బిడ్/ఆఫర్‌ను ఆమోదించవచ్చు/తిరస్కరించవచ్చు/ సవరించవచ్చు/రద్దు చేయవచ్చు లేదా వేలాన్ని వాయిదా వేయవచ్చు.
4. విజయవంతమైన కొనుగోలుదారు/బిడ్డర్, వర్తించే చట్టం ప్రకారం, తనకు/ఆమెకు/దానికి అనుకూలంగా హామీ ఇవ్వబడిన ఆస్తిని బదిలీ చేయడానికి/అప్పగించడానికి చెల్లించాల్సిన ఏవైనా చట్టబద్ధమైన బకాయిలు, పన్నులు, రుసుములు, కొనుగోలు విలువపై వర్తించే GST, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు మొదలైనవాటిని భరించాలి.
5. వేలం వేయాలనుకునే బిడ్డర్లు, తమ బిడ్‌ను సమర్పించే ముందు, హామీగా ఉంచిన ఆస్తిపై ఉన్న భారాలు, దాని యాజమాన్య హక్కు మరియు చట్టబద్ధమైన బకాయిలతో సహా, ఆ హామీ ఆస్తులను ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు మొదలైన వాటికి సంబంధించి తమ సొంత స్వతంత్ర విచారణలు/సముచిత పరిశీలన చేసుకోవాలి. ఈ వేలం ప్రకటన ARCIL యొక్క ఎలాంటి నిబద్ధతను లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు ఏర్పరచబోదు. ARCIL యొక్క అధీకృత అధికారి ఏవైనా మూడవ పక్షం క్లెయిమ్‌లు/హక్కులు/ బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు.
6. వార్తాపత్రికలో ప్రచురించబడిన వేలం ప్రకటనలో పేర్కొన్న వివరాలు, దిగువ సంతకం చేసిన వారి సమాచారం మేరకు ఉత్తమంగా తెలియజేయబడ్డాయి; అయినప్పటికీ, ఏవైనా పొరపాట్లు, తప్పుడు ప్రకటనలు లేదా లోపాలకు దిగువ సంతకం చేసిన వారు బాధ్యత వహించరు.
7. సదరు బకాయిలకు బాధ్యత వహించే రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు, పైన పేర్కొన్న వేలం అమ్మకం నిర్వహణ గురించి, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) నియమాలలోని 8 మరియు 9 నిబంధనల ప్రకారం ఈ అమ్మకం ప్రకటనను ఒక నోటీసుగా పరిగణించాలి.
8. పైన షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైన పక్షంలో, నియమాలు మరియు చట్టంలోని నియమం 8(5) నిబంధనల ప్రకారం ఏదైనా ఇతర పద్ధతుల ద్వారా భద్రపరచబడిన ఆస్తిని విక్రయించే హక్కు ARCILకి ఉంటుంది.

స్థలం: చిత్తూరు
తేదీ : : 27.06.2026

సంతకం/-
అధీకృత అధికారి
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్



Arcil

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (ఆర్సిల్)
వివిధ ఆర్సిల్ ట్రస్టులకు ట్రస్టీగా వ్యవహరిస్తున్న హోదాలో
ఆర్సిల్ కార్యాలయం: ది రూబీ, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (పశ్చిమ), ముంబై-400 028
వెబ్‌సైట్: HTTPS://AUCTION.ARCIL.CO.IN; CIN-U65999MH2002PLC134884

**ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణ మరియు సెక్యూరిటీ ఆసక్తుల అమలు చట్టం, 2002 (SARFAESI చట్టం) మరియు సెక్యూరిటీ ఆసక్తుల (అమలు) నియమాలు, 2002లోని నియమాలు 6, 8 & 9ల క్రింద అధికారాలను ఉపయోగించి ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా అమ్మకం కోసం ప్రజా ప్రకటన. సెక్యూరిటీ ఆసక్తుల (అమలు) నియమాలు, 2002లోని నియమాలు 6, 8 & 9లతో కలిపి చదవాలి.**

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) / హామీదారు(లు) / తనఖాదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, వివిధ ఆర్సిల్ ట్రస్టులకు ("ARCIL") ట్రస్టీ హోదాలో వ్యవహరిస్తున్న అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్‌కు (రిజిస్టర్డ్ అసైన్‌మెంట్ అగ్రిమెంట్ల ద్వారా ఆర్థిక ఆస్తి అప్పగింతకు అనుగుణంగా) తనఖా/చార్జ్ చేయబడిన, క్రింద వివరించబడిన స్థిరాస్తి(లు)ను, బకాయి ఉన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైనవాటితో పాటుగా వసూలు చేయడం కోసం, క్రింద వివరించిన విధంగా, ఆన్‌లైన్ ఇ-వేలం పద్ధతిలో "యథాతథంగా", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏది ఉంటే అది" మరియు "ఎటువంటి ఆధారం లేకుండా" అనే ప్రాతిపదికన అమ్మడం జరుగుతుంది. ఈ అమ్మకం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) నియమాలు, 2002లోని నియమాలు 6, 8 మరియు 9లతో కలిపి చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") యొక్క నిబంధనల ప్రకారం జరుగుతుంది. ("నియమాలు").

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత/లు / హామీదారు/లు / తాకట్టుదారు/లు | రుణ ఖాతా సంఖ్య & విక్రయిస్తున్న బ్యాంకు | ట్రస్ట్ పేరు | 19-10-2022 తేదీన జారీ చేసిన సర్ఫేసి నోటీసు ప్రకారం బకాయి మొత్తం | స్వాధీన రకం మరియు తేదీ / తనిఖీ తేదీ / ఆస్తి రకం మరియు ప్రాంతం | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) / రిజర్వ్ ధర / ఈ-వేలం తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|
| రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి మేడసాని సుబ్రమణ్యం నాయుడు సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి ఎం. రాధిక హామీదారు: శ్రీ/శ్రీమతి | LP0000000034025 వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (VHFC) | ఆర్సిల్-ట్రస్ట్-2025-018 | 12-10-2023 నాటికి రూ. 1280788/-. + దానిపై అదనపు వడ్డీ + న్యాయ ఖర్చులు. | భౌతిక తేదీ 21-10-2024<br>అభ్యర్థన మేరకు ఏర్పాటు చేయబడుతుంది<br>2025 చదరపు అడుగులు లేదా 225 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం పూర్తిగా | రూ.263100 /- (రెండు లక్షల అరవై మూడు వేల నూట రూపాయలు మాత్రమే)<br>రూ.2631000 /-(ఇరవై ఆరు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే)<br>24-07-2026 న మధ్యాహ్నం 3:30 గంటలకు |

వేలం వేయబడుతున్న సురక్షిత ఆస్తి యొక్క వివరణ: అంశం సంఖ్య 1: చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ వద్ద ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, పాకాల ఉపజిల్లా, పులిచెర్ల మండలం, 99 బోదిరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయితీ మరియు రెవెన్యూ, మతుకువారిపల్లి గ్రామం పంచాయిత్, 99 బోడిరెడ్డిగారి పల్లె గ్రామం మజర, కొత్తపల్లి, బోడిరెడ్డిగారిపల్లె గ్రామ ఖాతాల సర్వే నెం.20-3 సైట్, తూర్పు-పశ్చిమ 27 అడుగులు లేదా 8.23 MTS; ఉత్తరం - దక్షిణం 48 అడుగులు లేదా 14.63 మీటర్లు; 144 SQYDS సైట్ పూర్తిగా, ఐటెమ్ నెం 2_ చిత్తూరు జిల్లాలో ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, పాకాల ఉపజిల్లా, పులిచెర్ల మండలం, 99 బోడిరెడ్డిగారిపల్లె గ్రామం, మత్తుకువారిపల్లి గ్రామ పంచాయితీ, కొత్తపల్లి, బోడిరెడ్డిగారిపల్లె గ్రామ ఖాతాల సర్వే నెం.20-2ఎ ఇంటి స్థలం, తూర్పు - పడమర 90 అడుగులు లేదా 27.43 మీటర్లు; ఉత్తరం - దక్షిణం 22.5 అడుగులు లేదా 6.88 మీ.; 2025 చదరపు అడుగులు లేదా 225 చదరపు గజాల స్థలం పూర్తిగా, పులిచెర్ల, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్, 517113 క్రింది విధంగా: తూర్పు – రోడ్డు, పడమర – సైట్ 5 X 48 మేరకు శ్రీ ఎం. సుబ్రమణ్యం నాయుడుకు అనుకూలంగా M.మునెమ్మ మరియు జి.శివప్రసాద్ నాయుడు విక్రయించారు / జి.నరసింహులు నాయుడు వ్యవసాయ భూమి, ఉత్తరం – ఎం.సుబ్రమణ్యం నాయుడు యొక్క స్థలం / పగడాల సుబ్బరాయులు మరియు పగడాల మునెమ్మల ఇంటి స్థలాలు, దక్షిణం – జి.శివప్రసాద్ నాయుడు మరియు జి.నరేష్ బాబుల స్థలం / మేడసాని మునెమ్మ మరియు ఎ.వెంకటమ్మల ఇంటి స్థలం

| | | | |
|---|---|---|---|
| ARCIL కు తెలిసిన పెండింగ్ వ్యాజ్యాలు | లేదు | ARCILకు తెలిసిన భారాలు/బకాయిలు | లేదు |
| బిడ్ సమర్పించడానికి చివరి తేదీ | అదే రోజు వేలానికి 2 గంటల ముందు | బిడ్ పెంపు మొత్తం: | బిడ్ పత్రంలో పేర్కొన్న విధంగా |
| డిమాండ్ డ్రాఫ్ట్ ఈ పేరు మీద తయారు చేయాలి పేరు మీద: | ఆర్సిల్-ట్రస్ట్-2025-018 | సమాన విలువకు చెల్లించబడుతుంది | |
| RTGS వివరాలు | ఆర్సిల్-ట్రస్ట్-2025-018, ట్రస్ట్ ఖాతా నెం: 57500001745590, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: కమలా మిల్ ఎక్స్‌టెన్షన్ సెంటర్, ముంబై, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: HDFC0000542 | | |
| సంప్రదించవలసిన వ్యక్తి పేరు మరియు నంబర్ | అర్పిత్ చౌదరి ARPIT.CHOUDHARY@VASTUHFC.COM; | | |

నిబంధనలు మరియు షరతులు:
1. ఈ వేలం అమ్మకం HTTPS://AUCTION.ARCIL.CO.IN వెబ్‌సైట్ ద్వారా ఇ-వేలం పద్ధతిలో, బిడ్ పత్రంలోని నిబంధనలు మరియు షరతులకు అనుగుణంగా, మరియు అందులో పేర్కొన్న విధానం ప్రకారం నిర్వహించబడుతోంది.
2. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ అవ్వడం, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి అధీకృత అధికారి ("AO")/ ARCIL బాధ్యత వహించరు.
3. వేలం యొక్క ఏ దశలోనైనా, AO ఎటువంటి కారణం చెప్పకుండా మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బిడ్/ఆఫర్‌ను ఆమోదించవచ్చు/తిరస్కరించవచ్చు/ సవరించవచ్చు/రద్దు చేయవచ్చు లేదా వేలాన్ని వాయిదా వేయవచ్చు.
4. విజయవంతమైన కొనుగోలుదారు/బిడ్డర్, వర్తించే చట్టం ప్రకారం, తనకు/ఆమెకు/దానికి అనుకూలంగా హామీ ఇవ్వబడిన ఆస్తిని బదిలీ చేయడానికి/అప్పగించడానికి చెల్లించాల్సిన ఏవైనా చట్టబద్ధమైన బకాయిలు, పన్నులు, రుసుములు, కొనుగోలు విలువపై వర్తించే GST, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు మొదలైనవాటిని భరించాలి.
5. వేలం వేయాలనుకునే బిడ్డర్లు, తమ బిడ్‌ను సమర్పించే ముందు, హామీగా ఉంచిన ఆస్తిపై ఉన్న భారాలు, దాని యాజమాన్య హక్కు మరియు చట్టబద్ధమైన బకాయిలతో సహా, ఆ హామీ ఆస్తులను ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు మొదలైన వాటికి సంబంధించి తమ సొంత స్వతంత్ర విచారణలు/సముచిత పరిశీలన చేసుకోవాలి. ఈ వేలం ప్రకటన ARCIL యొక్క ఎలాంటి నిబద్ధతను లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు ఏర్పరచబోదు. ARCIL యొక్క అధీకృత అధికారి ఏవైనా మూడవ పక్షం క్లెయిమ్‌లు/హక్కులు/ బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు.
6. వార్తాపత్రికలో ప్రచురించబడిన వేలం ప్రకటనలో పేర్కొన్న వివరాలు, దిగువ సంతకం చేసిన వారి సమాచారం మేరకు ఉత్తమంగా తెలియజేయబడ్డాయి; అయినప్పటికీ, ఏవైనా పొరపాట్లు, తప్పుడు ప్రకటనలు లేదా లోపాలకు దిగువ సంతకం చేసిన వారు బాధ్యత వహించరు.
7. సదరు బకాయిలకు బాధ్యత వహించే రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు, పైన పేర్కొన్న వేలం అమ్మకం నిర్వహణ గురించి, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) నియమాలలోని 8 మరియు 9 నిబంధనల ప్రకారం ఈ అమ్మకం ప్రకటనను ఒక నోటీసుగా పరిగణించాలి.
8. పైన షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైన పక్షంలో, నియమాలు మరియు చట్టంలోని నియమం 8(5) నిబంధనల ప్రకారం ఏదైనా ఇతర పద్ధతుల ద్వారా భద్రపరచబడిన ఆస్తిని విక్రయించే హక్కు ARCILకి ఉంటుంది.

స్థలం: చిత్తూరు
తేదీ : : 27.06.2026

సంతకం/-
అధీకృత అధికారి
ఆస్తి పునర్నిర్మాణ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

# ఎస్ఐఆర్ పట్ల నిర్లక్ష్యం వద్దు.. అందరూ యాక్టీవ్‌గా పని చేయాలి

**- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**
**- క్యాంప్ కార్యాలయంలో ఎస్ఐఆర్ పై సమావేశం**
**- బీఎల్ఏలు ప్రతి ఇంటికీ రెండు సార్లు వెళ్లాలని సూచన**

**రాప్తాడు, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పట్ల ఎవరూ నిర్లక్ష్యం వహించవద్దని.. క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని పార్టీ శ్రేణులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఆమె ఎస్ఐఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈనెల 15వ తేది నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎంత వరకు పని చేస్తున్నారని ఆరా తీశారు. కొన్ని చోట్ల ఈ విషయంపై అవగాహన లేకపోవడం, బీఎల్ఏలు సరిగా పని చేయకపోవడం వంటి విషయాలను ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రతీ 20-25 ఏళ్లకోసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ జరుగుతుందని.. 2002 ఓటర్ల జాబితాను పరిగణలోకి తీసుకుని చేస్తున్నట్లు చెప్పామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించామని.. ఇంకా కొందరు దీనిపై యాక్టీవ్ గా పని చేయడం లేదన్నారు. స్థానికంగా మండల, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జిలు దీనిని బాధ్యతగా తీసుకోవాలన్నారు. జులై 14వ తేదీలోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ చేస్తారన్నారు. జులై 15నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాల్సి ఉంటుందన్నారు. బీఎల్ఏలు ప్రతి ఇంటికీ రెండు సార్లు వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. అర్హులైన ఏఒ?క్క ఓటు కూడా పోకుండా చూడాలన్నారు. వైసీపీ నాయకులు చేస్తున్న పనుల మీద అప్రమత్తంగా ఉండాలన్నారు. కొందరు చదువుకోని వారిని మభ్యపెట్టే ప్రమాదం ఉంటుందని.. బీఎల్ఏలు ఈవిషయాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి తమ దృష్టికి తీసుకురాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# త్యాగానికి ప్రతీక మొహర్రం

**- పీర్ల చావిడీని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**



**నరసరావుపేట జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మొహర్రం పర్వదినం సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని కోట సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన పీర్ల చావిడీలను శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొహర్రం అందరి జీవితాల్లో శాంతిని నింపాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఎన్ని కష్టాలు, సవాళ్లు ఎదురైనా సత్య మార్గంలోనే నడవాలనే గొప్ప స్ఫూర్తిని ఈ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు. సా.శ. 680లో ఇరాక్‌లోని కర్బలా మైదానంలో అధర్మానికి తలవంచకుండా, న్యాయం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఇమామ్ హుస్సేన్ మహోన్నత త్యాగాన్ని ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. మొహర్రం అంటేనే త్యాగానికి మరొక పేరు. ఉమయ్యద్ పాలకుడు యజీద్‌కు లొంగకుండా, ధర్మం కోసం కుటుంబంతో సహా కర్బలాలో వీరమరణం పొందిన ఇమామ్ హుస్సేన్ పోరాటం నేటి తరానికి ఆదర్శం అని డాక్టర్ అరవింద బాబు తెలిపారు. తాజియాల ఊరేగింపు, పీర్ల చావిడీలు కర్బలా వీరుల త్యాగానికి ప్రతిరూపాలని వివరించారు. మొహర్రం నెల 10వ రోజు ఆషురా నాడు ఇమామ్ హుస్సేన్ 72 మంది అనుచరులతో వీరమరణం పొందినట్టు చరిత్ర చెబుతోందని, తారీఖ్ అల్-తబరీ వంటి చారిత్రక గ్రంథాలు ఈ ఘటనను ధృవీకరిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పవిత్ర మొహర్రం సమాజంలో ప్రతి ఒక్కరినీ ధర్మ మార్గంలో నడిపించాలని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు

**ఉరవకొండ,జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని ఆమిద్యాల గ్రామంలో మొహరం వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ ఉత్సవాల్లో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. డప్పులు, సన్నాయి వాయిద్యాల నాదాల మధ్య నిర్వహించిన మొహరం ఊరేగింపు గ్రామ వీధులన్నింటిలో ఘనంగా సాగింది. అలంకరించిన పీర్లను భక్తులు భక్తిపూర్వకంగా మోసుకుంటూ ఊరేగించగా, గ్రామమంతా భక్తి పారవశ్యంతో కళకళలాడింది. ముఖ్యంగా పురుషులు డప్పుల వాయిద్యాల నడుమ వేట కొడవళ్లను చేతబట్టి చేసిన సంప్రదాయ నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేడుకలను తిలకించేందుకు మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పీర్ల దర్శనం కోసం భక్తులు పోటెత్తగా, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మొహరం ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పానకాల పండుగకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, మత సామరస్యానికి ప్రతీకగా మొహరం వేడుకలు నిలుస్తున్నాయని తెలిపారు. గ్రామస్తుల ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు ఈ ఉత్సవాలు నిదర్శనమని పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించనున్న జలధి కార్యక్రమంతో ఈ ఏడాది మొహరం వేడుకలు ముగియనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. భక్తుల సందడి, సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలతో ఆమిద్యాల గ్రామంలో మొహరం ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఎలాంటి ఘటనలు జరగకుండా ఉరవకొండ పోలీసులు గట్టి ఏర్పాటు నిర్వహించారు.

# నేడు గన్నవరం చేరుకోనున్న ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** వ్యక్తిగత పనుల నిమిత్తం అమెరికా పర్యటనకు వెళ్లిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శనివారం గన్నవరం చేరుకొనున్నారు. అమెరికాలోని వ్యాపార కార్యకలాపాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు ఈనెల 6వ తేదీ కుటుంబ సమేతంగా యార్లగడ్డ వెంకట్రావు అమెరికా వెళ్లారు. 20 రోజులు పాటు అమెరికాలో ఉన్న ఆయన పర్యటనని విజయవంతంగా ముగించుకొని శనివారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయానికి రానున్నారు. కాగా అమెరికాలో వ్యాపారసంస్థలు నిర్వహిస్తున్న యార్లగడ్డ గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేవలం ఒక్కసారి మాత్రమే అమెరికా వెళ్లిన ఆయన కేవలం 10రోజులు మాత్రమే అక్కడ ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన అక్రమ కేసులు కారణంగా గత 2 సంవత్సరాలుగా ఆయన అమెరికా వెళ్లేందుకు కేసులు అడ్డంకిగా మారాయి. అమెరికాలోని తన వ్యాపార కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు అనుమతి ఇవ్వాలని వెంకట్రావ్ కోర్టుకు విజ్ఞప్తి చేయడంతో ఇటీవల కోర్టు అమెరికా పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన తరువాత గత రెండు సంవత్సరాలుగా స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ గన్నవరం అభివృద్ధితోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అమెరికా పర్యటన ముగించుకుని గన్నవరం వస్తున్న యార్లగడ్డకు ఘనంగా స్వాగతం పలికేందుకు టిడిపి నాయకులు కార్యకర్తలు సన్నద్ధమవుతున్నారు.

# దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

**- డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం. ..దేశ యువతను కాపాడుదాం - జిల్లా ఎస్. పి. జగదీష్**

**అనంతపురం, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని జిల్లాఎస్.పి.జగదీష్ తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక ఆర్ట్స్ కాలేజి ఎగ్జిబిషన్ మైదానంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేకదినోత్సవంసందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం మరియు విభిన్న ప్రతిభావంతుల శాఖ , ఈగల్ విభాగం సంయుక్తంగా ప్రజా చైతన్యఅవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్.పి. జగదీష్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ జడ్జి రాజశేఖర్, జిల్లారెవెన్యూ అధికారి మాలోల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్.పి. జగదీష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత శక్తి ముఖ్యమైనపాత్రపోషిస్తుందని అందువల్ల మాదక ద్రవ్య రహిత భారత దేశ ప్రచారంలో గరిష్టసంఖ్యలో యువతచేరడం చాలా ప్రధానమని పేర్కొన్నారు. ముఖ్యంగా మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా యొక్క ఈ సవాల్ ను ఎదుర్కోవడానికి ఈరోజు మనమందరంకలిసినషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజల్లో ఒక మంచి మార్పు రావాలనే సంకల్పంతో ప్రయత్నించడం జరుగు తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేస్తూ దురలవాట్లకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న నేటి యువతను కాపాడుటకు తమ వంతుగా సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. నేటి యువత తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని అలాగే తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా క్రమశిక్షణ, సత్ ప్రవర్తనతో ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టుటకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1 9 7 2 కు ఫోన్ చేసి సమాచారం తెలపాలని, సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్. పి. భరోసా కల్పించారు. అంతేగాక మాదకద్రవ్యాల నివారణ కోసం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఈగల్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా చర్యలు తీసుకొని డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాలను గుర్తించి చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఅనేకక ార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని ఇందులో భాగంగానే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎస్.పి. తెలిపారు. డ్రగ్స్ వినియోగించి న వారికి ప్రత్యేకంగాప్రభుత్వం ద్వారా పునరావాస కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి వారికి తిరిగి మంచి భవిష్యత్తు కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఎస్ . పి.తెలిపారు.ప్రతి సంవత్సరం జూన్ 26న మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు ఎస్.పి. తెలిపారు.

# ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**- ఈఆర్‌వోలు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**- జిల్లా అధికారులు వారి సంబంధిత కార్యాలయాల్లో సర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురము, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఈఆర్‌వోలు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, వివిధ శాఖల హెచ్‌వోడీలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో 2002 ఓటరు జాబితా అందుబాటులో ఉండేలా సంబంధిత ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్యూమరేషన్‌లో పూర్తి పారదర్శకత పాటించాలనీ సూచించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ మరియు వార్డు సచివాలయాల్లో 2002 ఓటరు జాబితా తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, ప్రజలు తమ వివరాల ధృవీకరణ కోసం ఇబ్బందులు పడకుండా ప్రతి సచివాలయంలో ఒకటి లేదా రెండు ఓటరు జాబితాలను ప్రింట్ చేసి హెల్ప్‌డెస్క్‌ల ద్వారా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు వారి సంబంధిత కార్యాలయాల్లో సర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలనీ పేర్కొన్నారు. బీఎల్‌వోలు ప్రతి ఇంటిని సందర్శించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టేలా ఈఆర్‌వోలు నిరంతరం పర్యవేక్షించాలని, ఆన్‌లైన్ వెరిఫికేషన్ విధానంపై బీఎల్‌వోలకు పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎలక్టోరల్ రోల్‌లో ఉన్న అన్‌మ్యాప్డ్, అనామలీస్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత ఈఎఫ్ ఫారాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. బీఎల్‌వోల వద్ద అందుబాటులో ఉండే అన్‌మ్యాప్డ్, అనామలీస్, ఆన్‌లైన్ మ్యాపింగ్ వివరాలను క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా సరిచూసుకోవాలని, బిఎల్ఏతో కలిసి ప్రతి రోజు సాయంత్రం కనీసం గంట సేపు రచ్చబండ లాంటి కామన్ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో క్రమం తప్పకుండా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో పలువురు ఉదయం పనులకు వెళ్ళే వారు ఉంటారని కావున ఉదయంపూట తొందరగా, అలాగే సాయంత్రం కూడా ఎన్యూమరేషన్ సిబ్బంది ఇంటింటి సందర్శన చేసి ఈఎఫ్ ఫారాలు పంపిణీ మరియు పూర్తి అయిన వాటి కలెక్షన్, అప్లోడ్ జరగాలని అన్నారు. రేపటికల్లా 2 లక్షల పురోగతి చేయించాలని ప్రణాళికాబద్ధంగా పని చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ పై వచ్చే ప్రతికూల వార్తలకు రీజాయిండర్ ఇవ్వాలని సూచించారు. అనంతపురం అర్బన్, రాప్తాడు, శింగనమల, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఎన్యూమరేషన్ పురోగతిని మరింత వేగవంతం చేయాలని, శని, ఆదివారాలు, సోమవారం దినాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ప్రజలు ఇళ్ల వద్దే అందుబాటులో ఉండే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ శాతం పెరగాలని ఆదేశించారు. ప్రతి రోజూ సాయంత్రం బీఎల్‌వోలు, బీఎల్‌ఏలతో సమీక్షించుకుని ఏ ఏ ప్రాంతాల్లో ఎన్ని ఫారాలు అప్‌లోడ్ అయ్యాయి, ఏవి పెండింగ్‌లో ఉన్నాయనే అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి రోజు బీఎల్వో, బిఎల్ఏ సమావేశానికి సంబంధించిన ఫోటోగ్రాఫ్ ఆధారాలను ఈఆర్‌వోలు భద్రపరచాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, జిల్లా స్థాయి అధికారులు ఈఆర్‌వోలకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బీఎల్‌వోలకు సహాయంగా ఈఎఫ్ ఫారం నింపడంలో ప్రజలకు అవగాహన కల్పించడంలో, సహాయపడడంలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది సహకారం అందించాలని అన్నారు. సచివాలయాల్లో ఉన్న ఎడ్యుకేషన్ సెక్రటరీలు లేదా తక్కువ పనిభారం ఉన్న ఇతర సిబ్బందిని గుర్తించి ఎన్యూమరేషన్ సపోర్టింగ్ విధులకు సహకారం కొరకు నియమించాలని సంబంధిత జీఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారిని ఆదేశించారు. డీఆర్‌డీఏ, మెప్మా, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామసభలు, మహిళా సంఘాల సమావేశాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు పర్యటించే సమయంలో వారికి స్థానిక సచివాలయ సిబ్బంది పూర్తి సహకారం అందేలా జిల్లా పంచాయతీ అధికారి, జెడ్పీ సీఈఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు సిబ్బంది అవసరమైన ప్రాంతాలను ఈఆర్‌వోలు ముందుగానే గుర్తించి జిల్లా అధికారులకు తెలియజేయాలని, సంబంధిత శాఖల అధికారులు వెంటనే సిబ్బందిని కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యం లేదా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ హెచ్చరించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి మలోల, అన్ని నియోజక వర్గాల ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా

# గంగమ్మ గుడి వద్ద అన్నదానం

**పలమనేరు , జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గంట వూరు బీసీ కాలనీలో ఉన్న శ్రీ శ్రీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. మురుగన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. అనంతరం గంగమ్మ తల్లి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఒకప్రాంతంలోనే ఓటు ఉండాలి

**-ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి**

**పుంగనూరు,జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఒక ప్రాంతంలోనే ఓటు ఉండాలని, రెండు ఓట్లు కలిగి ఉంటే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. పుంగనూరు ఎమ్మార్వో ఆఫీస్ లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోను 2.40 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, ప్రతి ఇంటికి బిఎల్‌వోలు వెళ్లి రెండు ఎన్యూమరేషన్ ఫారములు అందజేయడం జరిగిందన్నారు. ఓటర్లు అందరు తమ సమాచారాన్ని పక్కాగా ఇవ్వాలన్నారు. రెండు ఓట్లు ఉన్న వారు ఇప్పుడే ఒక ప్రాంతంలో మాత్రమే ఓటరుగా ఎన్యూమరేషన్ ఫారం అందించాలన్నారు. లేకపోతే విచారణలో రెండు, ఆపైగా ఓట్లు ఉంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, దీని ద్వారా శిక్షార్హులౌతారన్నారు. దీూా లో ప్రతి ఇంటా సమగ్రంగా సర్వే నిర్వహించడం జరుగుతోందని, ఎలాంటి పొరపాట్లు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రాము సిబ్బంది పాల్గొన్నారు.

# పలమనేరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కె.ఆర్ జయ శంకర్‌కు అవార్డులు





**పలమనేరు , జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కర్ణాటక రాజధాని బెంగళూరులో 26-6-26 వతేది శుక్రవారం నిర్వహించబడ్డ ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ అవార్డు ల కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం అత్యుత్తమ సేవా కార్యక్రమాలు, ఉత్తమ ప్రతిభ కనుపర్చిన సమాజ సేవలో గుర్తింపు పొందిన లయన్స్ క్లబ్ లకు, లయన్స్ క్లబ్ అధ్యక్షులుకు లయన్స్ గవర్నర్ ద్వారా అవార్డులు, ప్రత్యేక ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సంవత్సరం బహుముఖ సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పలమనేరు లయన్స్ క్లబ్ కు అవార్డులు, ప్రశంసలు దక్కడం అభినందనీయమన్నారు. క్లబ్ ప్రెసిడెంట్ కే. ఆర్. జయ శంకర్ కు ఉత్తమ సేవా కార్యక్రమాలుకు గాను 'అవుస్టాండింగ్ ప్రెసిడెంట్ అవార్డు 'ను ఇనర్నేషనల్ లయన్స్ క్లబ్ వారు ప్రధానం చేశారు. ఇటువంటి అవార్డు రావడం గొప్ప విషయమని పలువురూ ప్రశంశించారు. అదే విధంగా లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశాలను, లక్ష్యాలను బహుముఖ సేవా కార్యక్రమాలతో సమాజంలో అట్టడుగుల అభ్యున్నతికీ కృషి చేసి నందుకు గాను లయన్స్ క్లబ్ పెసిడెంట్ జయశంకర్ కు ' సర్టిఫికెట్ ఆఫ్ ఏప్రిషియేషన్ ' ను లయన్స్ క్లబ్ గవర్నర్ అశ్వర్థ నారాయణ స్వామీ ప్రధానం చేశారు. పలమనేరు లయన్స్ క్లబ్ ద్వారా రెగ్యులర్ గా నిర్వహిస్తున్న ఉచిత నేత్ర చికిత్స శిబిరాలకు గాను ఎక్సెంట్ సర్వీస్ అవార్డు ను పలమనేరు క్లబ్ దక్కించుకుందన్నారు. అంతే కాకుండా పర్మినెంట్ సేవా కార్యక్రమాలు ముందుకు పోతున్నందుకు గాను పలమనేరు లయన్స్ క్లబ్ కు పర్మినెంట్ ప్రాజెక్టు అవార్డు ను కూడా లయన్స్ గవర్నర్ ప్రధానం చేశారు. ఈ సంవత్సరం పలమనేరు లయన్స్ క్లబ్ ఈ విధంగా అత్యుత్తమ సేవా కార్యక్రమాలతో అనేక పురస్కారాలు అవార్డు లు పొందడం గర్వకారణమని ప్రెసిడెంట్ జయశంకర్ వారి టీమ్ నుతోటి లయన్స్ క్లబ్ సభ్యులు పలమనేరు ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# ఓటుకు డోకా ఉండదు

**సత్యవేడు, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఓటర్లు కొన్ని పరిస్థితుల దృష్ట్యా మ్యాపింగ్ చేసుకోకపోయిన తగిన ఆధారాలు సమర్పిస్తే ఓటుకు డోకా ఉండదని ,సత్యవేడు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ నమోదు అధికారిని రోజ్ మండ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సర్ ప్రక్రియ ప్రగతిపై పలువురు బిఎల్వోలు,అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా రోజ్ మండ్ మీడియాతో మాట్లాడుతూ మ్యాపింగ్ కు సంబంధించి ఓటర్లు ఎవరూ కూడా అపోహ పడాల్సిన పని లేదన్నారు. మ్యాపింగ్ కానీ ఓటర్లకు నోటీసులు పంపిన వెంటనే ఎన్నికల సంఘం పేర్కొన్న 12 రకాల గుర్తింపులో ఏదో ఒకటి సమర్పిస్తే ఓటర్ల జాబితాలో పేరు తొలగించరన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో రెండు లక్షల 16 వేల 202 ఓటర్లకు సంబంధించి ఎన్రోల్మెంట ఫామ్లు పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటికే రెండు లక్షల 10 వేల 208 ఫామ్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. నియోజకవర్గ స్థాయిలో రోజుకు 12,000 చొప్పున టార్గెట్ పూర్తి చేయాల్సి ఉందని,ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు,సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. యితే సంబంధిత బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి 2002 ఓటర్ల జాబితాతో సరిపోల్చి ఎన్రోల్మెంట్ ఫారాలు అందజేయాలన్నారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేసి నమోదు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు అధికారులు,బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) కృషి చెయ్యాలని ఆదేశించారు. సర్ ప్రక్రియలో నియోజకవర్గంలో డిజిటలైజేషన్ పరంగా నారాయణవనం 20.02 శాతం మొదటి స్థానంలో ఉండగా సత్యవేడు 19.87 శాతం తో రెండవ స్థానంలో ఉందన్నారు. తదుపరి బుచ్చినాయుడు కండ్రిగ 17.62 శాతంతో తృతీయ స్థానంలో ఉన్నట్టు వివరించారు. జాబితాలో ఉన్న వ్యక్తులు ఆ ఇంటిలో లేకపోతే వారు ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారో గుర్తించి వివరాలను నమోదు చేయాల్సి ఉందన్నారు. ప్రత్యేక కార్యాచరణతో పనులను వేగవంతం చేసి శాతాన్ని గణనీయంగా పెంచాలని అధికారులకు సూచించారు. బీఎల్‌వోలు ప్రతి గృహాన్ని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరుకు ఎన్రోల్మెంట్ ఫారాలు అందజేయాలని, ఎవరూ మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకు మునుపు ఈఆర్ఓ రోజ్ మండ్ దాసుకుప్పం,పేరడం గ్రామాల్లో పర్యటించి అక్కడ వీఆర్వోలు కొనసాగిస్తున్న సర్ కార్యక్రమ తీరు తెన్నులను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈసమావేశంలో సర్వే డిటి త్యాగరాజు, వీఆర్వోలు వినోద్ కుమార్,రమేష్,కలై వన్నన్,వీఆర్ఏ మౌనిక,డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధురి పలువురు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు

**సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు పెద్ద ఊరట**
**పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి**



**పుట్టపర్తి, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందిస్తున్న ఆర్థిక సాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటోందని పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అన్నారు. శుక్రవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి నియోజకవర్గానికి చెందిన 33 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 20,86,536 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు అండగా నిలుస్తూ కష్టకాలంలో ఆదుకుంటున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఆపద్బాంధవుడని కొనియాడారు. కష్టాల్లో ఉన్నప్పుడు సాయం చేసిన వ్యక్తిని, ప్రభుత్వాన్ని ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో పుట్టపర్తి నియోజకవర్గంలో మొత్తం 431 మంది లబ్ధిదారులకు రూ. 4.12 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేసి పేద కుటుంబాలను ఆదుకున్నామని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. పలు రకాల జబ్బులతో ఇబ్బంది పడి ఆసుపత్రిలో లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకుని ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 3 మాసాల్లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సహకార సొసైటీ అధ్యక్షులు విజయకుమార్ , సామకోటి ఆదినారాయణ, శ్రీరామ్ నాయక్, శ్రీరాములు ,రాజా కూటమి నాయకులు, అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో 'యాంటీ డ్రగ్' అవగాహన సదస్సు

**- డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్ అంధకారమే : జిల్లా ఎస్పీ**




**మదనపల్లె, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మదనపల్లె లోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణంలో శుక్రవారం ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజలతో కలిసి భారీ అవగాహన సదస్సు, నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మాదకద్రవ్యాలు సేవించినా, విక్రయించినా కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోల్పోవడంతో పాటు పాస్‌పోర్ట్ కూడా లభించదని తెలిపారు. అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి మాట్లాడుతూ మత్తు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ, ధాత్రి ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ స్వాతి చక్రపాణి, అధికారులు పాల్గొన్నారు.

## బహుధాపై చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఎవరు ఇచ్చారు

**- వాల్మీకి జనసైనిక్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముత్తరాశి హరికృష్ణ**



**మదనపల్లె, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని బహుధా కాలువపై చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు అనుమతులు ఎవరు ఇచ్చారని వాల్మీకి జన సైనిక్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముత్తరాశి హరికృష్ణ సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్ వద్ద ఆయన మాట్లాడుతూ తాము చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. బహుద కాలువపై అక్రమ కట్టడాలు నిర్మించకూడదంటూ ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. శివాజీ విగ్రహాన్ని అక్కడి నుంచి మరో చోటికి తరలించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులకు వాల్మీకి సంఘాలు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వ పెద్దలు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘాల నాయకులు పూలకుంట్ల హరిబాబు,మేకల విజయ మోహన్,విష్ణు చైతన్య,వేణు,రామకృష్ణ, నరసింహ,శంకర, రాజేష్,తేజ సూరి తదితరులు పాల్గొన్నారు.

## యువతే దేశ భవిష్యత్తు

**- ఎన్ డి విజయ జ్యోతి**

**కడప ఎర్ర ముక్కపల్లి, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రతి విద్యార్థిలో అపా రమైన ప్రతిభ, ప్రత్యేకత ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు యువత ఎదుర్కొం టున్న సమస్యలపై రాహుల్ గాంధీ ఈనెల 17వ తేదీన రాజస్థాన్లోని కోటాలో నిర్వహించిన "చాత్రోం కీ గూంజ్" యువత ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన దేశ విద్యా వ్యవస్థ పైన అనేక విమర్శ నాస్త్రాలు సంధించిన విషయం విధితమే అన్నారు. ఈ సమావే శంలో కడప, కమలాపురం అసెంబ్లీ కోఆర్డినేటర్లు బండి జకరయ్య, మీగడ అశోక్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీఖ్ ఖాన్, యువజన కాంగ్రెస్ ఆర్టీఐ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, కేకేసి జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు, కేకేసి నగర చైర్మన్, షామీర్ హుస్సేన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, జవహర్ బాలమంచు జిల్లా అధ్యక్షులు పూల్లూరు భాష, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నంది మండలం వెంకటసుబ్బ య్య అలియాస్ అఖిల్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలగిరి శివ, యువజన కాంగ్రెస్ కడప నగర అధ్యక్షులు మంచాల అవినాష్, అట్లూరు మండల కాంగ్రె స్ అధ్యక్షులు శీలం గంగయ్య, , జాబీర్ అలీ, వీరయ్య, అమీర్ భాష, పాలెం హరిప్రసాద్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచిన మిట్స్ వర్సిటీ ఎన్‌సీసీ క్యాడెట్

**- అభినందించిన ఛాన్సలర్ డాక్టర్ యెన్. విజయభాస్కర్ చౌదరి**



**మదనపల్లె/ కురబలకోట, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ కి చెందిన ఎన్‌సీసీ క్యాడెట్ అండర్ ఆఫీసర్ ఎన్. సాయి హార్ధిక్ కుమార్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక సైబర్ డిఫెండర్ కోర్స్ లో విశేష ప్రతిభ కనబరిచారని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి యువరాజ్ తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ సర్టిఫికేషన్ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. కాగా చిత్తూరు జిల్లా 35(ఏ) బెటాలియన్ ఎన్‌సీసీ నుంచి ఏకైక క్యాడెట్‌గా ఎన్. సాయి హార్ధిక్ కుమార్ ఎంపిక కావడం గర్వకారణం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ శిబిరాన్ని ఎన్‌సీసీ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ వీరేంద్ర వత్స, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్-నికోబార్ డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కమోడోర్ నంబియత్ సుదీప్ లు పర్యవేక్షణ వహించి సర్టిఫికెట్ ను అందజేశారని తెలిపారు. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన యెన్ సి సి విద్యార్థిని యూనివర్సిటీ ఫౌండర్ అండ్ చాన్సలర్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ప్రో- ఛాన్సలర్ యెన్. ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ళ, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎన్. నవీన్ కుమార్ మరియు 35 ఆంధ్ర బెటాలియన్ చిత్తూర్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ మోనిష్ ఎన్.వి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ పీ. లోకనాథన్ అభినందనలు తెలియజేశారు. 35 ఆంధ్ర బెటాలియన్ చిత్తూర్ తరపున సహాయసహకారాలు అందించిన కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ మోనిష్ ఎన్.వి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ పీ. లోకనాథన్ లకు ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎన్. నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే



**వాల్మీకిపురం,జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వాల్మీకి పురం మండలం గండబోయిన పల్లికి చెందిన షేక్ అమీర్ భాష (32)కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును శుక్రవారం స్థానిక నాయకులు అందజేశారు. నాలుగు నెలల క్రితం జరిగిన ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదంలో అమీర్ భాష కాలికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా గండబోయినపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక నాయకులు పులి సత్యనారాయణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, శేషాద్రి రెడ్డి విజ్ఞప్తి మేరకు అమీర్ భాషకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సహాయక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. స్థానిక నాయకులు పులి సత్యనారాయణ రెడ్డి, శేషాద్రి రెడ్డి, డీలర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవతోనే బాధితుడికి ఆర్థిక సహాయం అందిందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ముందుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గండబోయినపల్లికి చెందిన లడ్డు, మహమ్మద్, ముబారక్, యువత పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

**- ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి**

**మదనపల్లె, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఆరు గాలం కష్టపడి, పెట్టుబడి పెట్టి రైతులు పండిస్తున్న పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి, కోల్డ్ స్టోరేజ్ లను నిర్మించి రైతు పండించే అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా కార్యదర్శి రామచంద్ర మాట్లాడుతూ రైతులకు పంటల భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. హంద్రీ- నీవా కాలవలు పూర్తి చేసి, చెరువులకు అనుసంధానం చేసి నీళ్లు ఇవ్వాలని కోరారు. టమోటా రైతుల ను నష్టాల నుంచి గట్టెక్కించడానికి జ్యూస్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని, కోల్డ్ స్టోరేజ్ లను తక్షణ కర్తవ్యంగా ఏర్పాటు చేసి టమోటా రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎం, మనోహర్ రెడ్డి, కార్యదర్శి గా ఎస్. రామచంద్ర, కమిటీ సభ్యులు గా ఎన్. వెంకటరమణారెడ్డి, ఎం. రమేష్ బాబు, సుబ్రమణ్యంరెడ్డి, పెద్ద రెడ్డప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## విద్యార్థుల గళం, ఛాత్రోన్‌కి గూంజ్‌ను జయప్రదం చేయాలి

**కడప కల్చరల్ ,జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ ) పిలు పు మేరకు, ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఆలోచనలకు అను గుణంగా "ఛాత్రోన్‌కి గూంజ్ -- విద్యార్థు ల గళం" కార్యక్రమాన్ని శని వారం ఉదయం 9:30 గంటల కు కడప నగరంలోని రాజ్ ఫంక్షన్ హాల్, రవీంద్ర నగర్‌లో నిర్వహి స్తున్నట్లు కడప నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సయ్య ద్ గౌస్ పీర్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో దేశవ్యాప్తంగా విద్యార్థు లు,నిరు ద్యోగ యువత ఎదుర్కొం టున్న ప్రధాన సమస్యలైన పేపర్ లీకులు, పరీక్షల నిర్వహణలో అవకతవ కలు, పెరుగుతున్న నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం, ప్రైవేటీకరణ, విద్యా వ్యవస్థలో లోపాలు వంటి అంశా లపై రాహుల్ గాంధీ చేసిన ప్రజెంటేషన్‌ను తెలుగులో వివ రిస్తారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ ముఖ్యమైన కార్యక్రమంలో విద్యా ర్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమ వుతున్న అభ్యర్థులు, నిరుద్యోగ యువత, అధ్యాపకులు, విద్యా వేత్తలు, తల్లిదండ్రులు, ప్రజాసం ఘాల ప్రతినిధులు, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. విద్యార్థుల సమస్యలు రాజకీయాలకు అతీతమైనవని, వారి హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువత గొంతుకను ప్రభుత్వానికి వినిపించే ప్రయత్నం జరుగు తుందని పేర్కొన్నారు. నేడు 27 జూన్ 2026 (శనివారం)సమయం ఉదయం 9:30 గం టలకు రాజ్ ఫంక్షన్ హాల్ రవీంద్ర నగర్, కడప నందు ఉంటుందని చెప్పారు.

## ఓట్ల తొలగింపుపై తప్పుడు ప్రచారం నమ్మొద్దు

**- సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి**



**మదనపల్లె, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ జూన్ 15 నుంచి మదనపల్లె డివిజన్లో ప్రారంభమైందని, ఈ సందర్భంగా సోషల్ మీడియాలో వస్తున్న ఓట్లు తొలగిస్తారనే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మ వద్దని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సూచించారు. శుక్రవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ లు) స్వయంగా వెళ్లి అవసరమైన ఫారాలను అందజేస్తారని చెప్పారు. ఫారాలను నింపడం రాని వారికి కూడా బి ఎల్ ఓ లే పూర్తి సహాయం అందిస్తారని తెలిపారు. ప్రజలు తమ ఓటరు వివరాలను ఈసీఐ యాప్ లేదా ఓటర్స్.ఈసీఐ.జిఓవి.ఇన్ ద్వారా కూడా సులభంగా నమోదు చేసుకోవచ్చని, సవరణలు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా సమీపంలోని బి ఎల్ ఓ లను లేదా సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## ఏఐవైఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**మదనపల్లె, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్. విజయన్, కార్యదర్శిగా జక్కల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఓబులేసు, సహాయ కార్యదర్శి గా జగన్ బాబు, కోశాధికారిగా అంజి లతో పాటు పదిమంది జిల్లా సమితి సభ్యులు గా నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ కుమార్ కి, సీపీఐ జిల్లా కార్యదర్శి పీ మహేష్ కి, ఏరియా కార్యదర్శి పీ. మురళీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్క ఓటర్‌కు న్యాయం జరగాలి

**- ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి**

**మదనపల్లె, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఎస్ఐఆర్‌లో అర్హులైన ప్రతి ఒక్క ఓటర్ కు న్యాయం జరగాలని ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి మదనపల్లె వైయస్సార్ పార్టీ కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆమెకు పార్టీ నాయకులు స్వాగతం పలికారు. వార్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సమాచార వ్యవస్థ, పోలింగ్ కేంద్రాల వారీగా జరుగుతున్న సమన్వయ ప్రక్రియ, బీఎల్‌ఏల పనితీరు, రోజువారీ నివేదికల నిర్వహణను ఆమె పరిశీలించారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్న తీరును ప్రశంసించారు. నిసార్ అహ్మద్ మాట్లాడుతూ, "మదనపల్లె నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్క ఓటరు జాబితాలో కొనసాగేందుకు పార్టీ యంత్రాంగం అత్యంత బాధ్యతాయుతంగా పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రావుల నరసింహా రెడ్డి, పట్టణ బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్ నవాజ్, మదనపల్లె రూరల్ బూత్ కమిటీ అధ్యక్షుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి, నిమ్మనపల్లె బూత్ కమిటీ అధ్యక్షులు రామమోహన్ రెడ్డి, ఈశ్వర్ నాయక్, గ్రానైట్ మహేశ్ , బయ్యా రెడ్డి, వడిగల శ్రీకాంత్, గుడిటి చరణ్, శంకర్ నాయక్, భాను, పవన్ నాసీర్, జహీర్ తదితరులతో పాటు బిఎల్ఏలు పాల్గొన్నారు.



# అన్నమయ్య జిల్లా

## తానా వడ్డిపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**-ముగ్గురు మృతి : ఎమ్మెల్యే దిగ్భ్రాంతి**



**పీలేరు , జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పీలేరు మండలం తానా వడ్డిపల్లి సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం అత్యంత బాధాకరమని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పీలేరు మండలం రేగల్లు గ్రామానికి చెందిన 8 మంది మొహరం పండుగ చూసేందుకు కలికిరి మండలం దూరేకులవారి పల్లికి వెళ్లి తిరిగి వస్తుండగా తానా వడ్డిపల్లి వద్ద వీరు ప్రయాణిస్తున్న ఆటోను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. శుక్రవారం ఉదయం పీలేరు ప్రభుత్వాసుపత్రికి చేరుకున్న ఆయన మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. "ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం చాలా బాధాకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలి. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది. తీవ్రంగా గాయపడిన ఐదుగురు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ ముబారక్ 55 మెహరున్ బి 70 నౌహిర్ 19 ముగ్గురు మృతి చెందగా, ఇర్ఫాని, ఆసిఫ్, వాహీద్, అఫ్జల్, సోహెబ్ ఐదు మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఉపాధ్యాయులు పోతం రమేష్ పుట్టినరోజు

**- అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం**



**పీలేరు, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఉపాధ్యా యుడు పోతం రమేష్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం పీలేరు పట్టణంలోని మార్కెట్ ఆవరణలో ఉన్న అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదాన కార్యక్ర మం చేపట్టారు. తన పుట్టినరో జును సేవా కార్యక్రమంతో జరుపుకోవాలన్న సంకల్పంతో పోతం రమేష్ సొంత ఖర్చులతో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. వందలాది మంది పేదలు, యాచకులు, కూలీలు అన్న క్యాంటీన్‌కు చేరుకుని భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పోతం రమేష్ మాట్లాడుతూ: "సమాజానికి విద్యతో పాటు సేవ కూడా అవసరం. పుట్టినరోజు అంటే కేక్ కట్ చేసుకోవడం కాదు, నలుగురు పేదల ఆకలి తీర్చడం. అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నం పెట్టే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజును ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని తోటి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు రమేష్ చేస్తున్న సేవా కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు, తోటి ఉపాధ్యాయులు, కూటమి నాయకులు అభినందించారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి రహత్ భాష,శెట్టి సుబ్రహ్మణ్యం, ఆర్. కృష్ణమూర్తి, వి.రామచంద్ర సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సర్‌పై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



**పీలేరు, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలకు తావు లేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని పీలేరు మండల తహసీల్దార్ శివకుమార్ అన్నారు. శుక్రవారం పీలేరు మండలంలోని పలు గ్రామాల్లో బీఎల్‌ఓలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే పనులను ఆర్డీఓ, పర్యవేక్షణ అధికారి నారాయణరెడ్డితో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివకుమార్ మాట్లాడుతూ, ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని బీఎల్‌ఓలకు సూచించారు. మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగా పూర్తి స్థాయిలో ధృవీకరణ చేపట్టి, ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచాలని ఆదేశించారు. ఆర్డీఓ నారాయణరెడ్డి మాట్లాడుతూ, నా×= సర్వే ప్రజాస్వామ్య ప్రక్రియలో అత్యంత కీలకమైన కార్యక్రమమని అన్నారు. ప్రతి బీఎల్‌ఓ తన పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రచారాలను నమ్మవద్దని, అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని తెలిపారు. సర్వేలో నిర్లక్ష్యం లేదా తప్పిదాలకు ఎలాంటి అవకాశం ఉండకూడదని హెచ్చరించారు. అనంతరం అధికారులు బీఎల్‌ఓల పనితీరును పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ప్రజల సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేస్తూ, సర్వేను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యవేక్షణలో రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌ఓలు, గ్రామస్థులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను తెరిపించండి




**పీలేరు ,జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పీలేరు మండలం దొడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను అధికారులు మూసివేయడంపై మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో (08.10.1998) శాసనసభ్యులు జీ.వి. శ్రీనాధ రెడ్డిచే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు కొత్త పల్లి,చుట్టు పక్కల ప్రాంతాల విద్యార్థులకు విద్యానందించి నేడు ఎంతో మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా, మేధావులుగా, తీర్చి దిద్దిన పాఠశాల ఈరోజు కార్పొరేట్, ప్రైవేట్, విద్యా సంస్థలకు దీటుగా పాఠశాల నిర్వహించలేక మూసివేయడం ఎంతో బాధించదగ్గ విషయమని దీనిని ఆసరాగా తీసుకోని కొంతమంది బడాబాబులు ఆ పాఠశాల గదులను తమ వ్యక్తి గత గోడౌన్లుగా ఉపయోగించుకుంటున్నారని పాఠశాలను అనధికారంగా ఉపయోగిస్తున్నారని పాఠశాల పర్యవేక్షణపై చరవాణి ద్వారా మండల విద్యాశాఖ అధికారులను,యం. పి. డి. ఓ. ను, గ్రామ సచివాలయ సెక్రటరీని వివరణ కోరగా పొంతనలేని సమాదానాలు తెలిపారని దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకువాలని డిమాండ్ చేశారు.

## పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు మృతి



**పల్నాడు జూన్26 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పల్నాడు జిల్లా మాచర్ల సమీపంలోని నగరవనం వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి పొదిలికి వెళు తున్న తుఫాన్ వాహనం, రోడ్డుపై ఆగి ఉన్న లారీని వేగంగా వచ్చి బలంగా ఢీకొట్టింది. తుఫాన్ వాహనంలో మొత్తం 13 మంది ప్రయాణిస్తుండగా, ఈ దుర్ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన కదిరి వెంకటేశ్వర్లు, కదిరి శారద, పిడుగు సత్యనారాయణ పిడుగు అంజలి మృతి చెందారు కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రైతు సంక్షేమమే వ్యవసాయ శాఖ లక్ష్యం

### వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జ్యోతి రమణి.



**మచిలీపట్నం జూన్26 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** రైతు సంక్షేమమే వ్యవసాయ శాఖ లక్ష్యమని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జ్యోతి రమణి అన్నారు. గురువారం మచిలీపట్నం మండలం అరిసేపల్లి ఆర్ ఎస్ కె ఆర్ ఎస్ కె రైతు సేవ కేంద్రం పరిధిలో కృష్ణాజిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జ్యోతిరమణి అసిస్టెంట్ డైరెక్టర్ రమాదేవి,ఏవో రామకుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ పూజిత సిబ్బందితో కలిసి రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ డైరెక్టర్ అనేకమైన రైతు గృహాలను సందర్శిస్తూ రైతన్న మీకోసం అనే కలర్ఫుల్ పాంప్లెట్లను ఇంటింటా పంపిణీ చేశారు. రైతులతో మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయం శ్రీరామరక్షగా ఉంటుందన్నారు. రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. వ్యవసా యంలో అభివృద్ధి, సంక్షేమం, ధ్యేయంగా వ్యవసాయ శాఖ నిరంతరం పనిచేస్తుంద న్నారు.అన్ని పథకాలకు అర్హత లభించే ఫార్మర్ రిజిస్ట్రేషన్ గూర్చి సవివరంగా తెలియజేశారు. ప్రతి రైతు వ్యవసాయ అసిస్టెంట్ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకుంటే విత్తనాలు ఎరువులు పొందటంలో వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ తో పొందడంలో ప్రథమ ప్రాముఖ్యత ఉంటుందన్నారు. ప్రతి 6 లేదా 8 సంవత్సరాలకు ఎదురయ్యే ఎలినినో ప్రభావాన్ని వర్షాభావ పరిస్థితులను సమిష్టిగా కలిసి ఎదుర్కోవాలని తెలియజేశారు. ప్రభుత్వం ఎలాంటి ప్రతికూలమైన పరిస్థితుల నైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందన్నారు. తక్కువ నీటితో పండే పంటలపై దృష్టి సారిస్తూ ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల తేమను నిల్వ ఉంచుకోవాలని రైతులతో అన్నారు. యూరియా డి.ఎ.పి మరియు కాంప్లెక్స్ ఎరువులను ప్రతి ఒక్క రైతు ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్స్ అనే యాప్ ద్వారా అందుబాటులో ఉన్న షాపులు లో ఆర్డర్ పెట్టుకొని క్యూఆర్ కోడ్ షాప్ యజమానికి అందించి, ఎరువులు కొనుగోలు చేయాలని తెలియజేసినారు. ఈ సందర్భంగా అనేక మంది రైతులు జాయింట్ డైరెక్టర్ తో ముచ్చటిస్తూ కేంద్ర ప్రభుత్వం ఎరువులు కొనుగోలు చేయుటకు ప్రత్యేకంగా యాప్ తయారు చేయడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ యాప్ రైతులకు చాలా దోహదకారిగా ఉంటుందన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న వ్యవసాయ శాఖకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## హర్ష కాలేజ్ సమీపంలో రోడ్డు ప్రమాదం..

### నలుగురికి గాయాలు.. ట్రాఫిక్‌కు అంతరాయం



**మచిలీపట్నం జూన్26 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని హర్ష కాలేజ్ సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. పెడన నుంచి మచిలీపట్నం వైపు వస్తున్న ఓ కారు అదుపుతప్పి ముందుగా వెళ్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. ఒకరికి చేతికి, మరొకరికి కాలికి గాయాలు కాగా, కారు ఢీకొట్టిన వేగానికి ఆటో ముందుకు దూసుకెళ్లి అదే మార్గంలో వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు కూడా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో మచిలీపట్నం--పెడన ప్రధాన రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది. వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

## చందర్లపాడు రోడ్డులో పారిశుద్ధ్య పనులు...



**నందిగామ జూన్26 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నందిగామలో చందర్లపాడు వెళ్లే ప్రధాన రహదారి వెంట శుక్రవారం పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువలను శుభ్రం చేస్తూ, పేరుకుపోయిన మురుగును తొలగించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రధాన రహదారి పరిశుభ్రంగా మారడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి పనులను నిరంతరం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నందిగామలో మండుతున్న ఎండలు..!



**నందిగామ జూన్26 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నందిగామలో గత వారం రోజులుగా చల్లటి వాతావరణం, మేఘావృత పరిస్థితులతో ప్రజలు ఊరట పొందారు. అయితే శుక్రవారం ఒక్కసారిగా వాతావరణం మారి ఎండలు మండిపడ్డాయి. ఉదయం నుంచే భానుడు తన ప్రతాపం చూపడంతో ఉక్కపోత పెరిగింది. మధ్యాహ్నం వేళ రోడ్లు నిర్మానుష్యంగా మారగా, అత్యవసర పనులు ఉన్నవారే బయటకు వచ్చారు. చల్లటి వాతావరణం నుంచి ఒక్కసారిగా తీవ్ర ఎండలు రావడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో వాతావరణం ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు.

## మచిలీపట్నంలో ఘనంగా మొహరం దుఃఖ దినాల ఆచరణ

### సెంటర్‌లో రక్త తర్పణంతో ఇమామ్ హుస్సేన్ త్యాగ స్మరణ




**మచిలీపట్నం జూన్26 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మొహరం దుఃఖ దినాల సందర్భంగా కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని చారిత్రాత్మక కోనేరు సెంటర్‌లో షియా ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో, శోకతప్త హృదయాలతో యౌమ్-ఎ-ఆషూరా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రవక్త మహమ్మద్ మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్, ఆయన కుటుంబ సభ్యులు మరియు అనుచరులు కార్బలా యుద్ధంలో చేసిన త్యాగాలను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు, శోకగీతాలు, మాతమ్ కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో నల్లటి వస్త్రాలు ధరించిన భక్తులు ఊరేగింపులో పాల్గొని, ఛాతీని బాదుకుంటూ శోకాన్ని వ్యక్తం చేశారు. కొందరు సంప్రదాయ ఆచారంలో భాగంగా పదునైన వస్తువులు, గొలుసులతో స్వయంగా గాయపరచుకుని రక్త తర్పణం నిర్వహించారు. దీంతో కోనేరు సెంటర్ పరిసరాలు శోకసంద్రంగా మారాయి. మసీదులు, కోనేరు సెంటర్ వద్ద ఇమామ్ హుస్సేన్ అమర త్యాగాలను స్మరిస్తూ మతపరమైన ప్రసంగాలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లింలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఇతర మతాలకు చెందిన ప్రజలు కూడా పాల్గొని మత సామరస్యాన్ని చాటారు. ఊరేగింపులో పాల్గొన్న భక్తులకు పలువురు నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మజ్జిగ, నిమ్మరసం, తాగునీటిని పంపిణీ చేశారు. మచిలీపట్నంలో షియా ముస్లింల జనాభా అధికంగా ఉండటంతో ఇక్కడ మొహరం ఆచారాలు మొఘలుల కాలం నుంచి, అనంతరం బ్రిటిష్ పాలనను దాటి నేటికీ సంప్రదాయబద్ధంగా కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత పెద్ద ఎత్తున యౌమ్-ఎ-ఆషూరా మాతమ్ జరిగే ప్రధాన ప్రాంతాల్లో మచిలీపట్నం కోనేరు సెంటర్ ఒకటిగా గుర్తింపు పొందింది.

## వ్యాపారవేత్తలుగా ఎదగాలనే సంకల్పమే విజయానికి తొలి అడుగు : జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



**మచిలీపట్నం జూన్26 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** వ్యాపారవేత్తలుగా ఎదగాలనే సంకల్పమే విజయానికి తొలి అడుగని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలు, రుణాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని యువత, మహిళలు స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు. వ్యాపార ఆలోచనతో పాటు పట్టుదల, నిరంతర కృషి ఉంటే చిన్న స్థాయి ప్రయత్నాలు సైతం పెద్ద విజయాలుగా మారుతాయని ఆయన పేర్కొన్నారు. మచిలీపట్నం నగరంలోని ఎన్ కన్వెన్షన్ హాల్లో నేషనల్ ఎస్సీ--ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో వ్యాపారవేత్త ఆశావహులకు పరిశ్రమల ఏర్పాటు, ప్రభుత్వ పథకాలు, రుణాల మంజూరు, మార్కెటింగ్ తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశం, సమాజం, ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విద్యతో పాటు వ్యాపార స్ఫూర్తి కూడా ఎంతో అవసరమని అన్నారు. మన దేశంలో ప్రతిభ, అవకాశాలు ఉన్నప్పటికీ వ్యాపారవేత్తలుగా మారాలనే ఆలోచన చాలామందిలో లేకపోవడం ప్రధాన సమస్య అని కలెక్టర్ అన్నారు. ఉద్యోగాలకే పరిమితం కాకుండా కొత్త ఉత్పత్తులు, సేవలను అందిస్తూ ఇతరులకు ఉపాధి కల్పించే దిశగా యువత ముందుకు రావాలని సూచించారు. వ్యాపారవేత్తగా మారాలనే సంకల్పం వచ్చిన క్షణం నుంచే విజయానికి సగం దూరం చేరుకున్నట్టేనని పేర్కొన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులు, నైపుణ్యాలు, మార్కెట్ అనుసంధానం ద్వారా ప్రగతి సాధించవచ్చున్నారు. వ్యాపారం ప్రారంభించేందుకు పెద్ద పెట్టుబడులు లేదా ఉన్నత విద్య మాత్రమే అవసరం కాదని, సంకల్పం, కృషి, పట్టుదల ముఖ్యమని చెప్పారు. ముంబైలో ఏడుగురు మహిళలు చిన్న స్థాయిలో ప్రారంభించిన లిజ్జత్ పాపడ్ సంస్థ నేడు వేల కోట్ల టర్నోవర్ కలిగిన సంస్థగా ఎదిగిన విషయాన్ని ఉదాహరణగా వివరించారు. జిల్లాలో వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. వ్యాపార ఆలోచనలు కలిగిన మహిళలు, యువతను గుర్తించి వారికి రుణాలు, శిక్షణ, మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు 'బయ్యర్--సెల్లర్ మీట్స్' నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రారంభంలో 200 మందితో చేపట్టాలని భావించిన ఈ కార్యక్రమానికి ప్రస్తుతం 738 మందికి పైగా ఆసక్తి చూపుతున్నారని వెల్లడించారు. వ్యాపారంలో సవాళ్లు సహజమని, విఫలమయ్యామనే భయంతో వెనుకడుగు వేయకుండా నిరంతరం ప్రయత్నిస్తే తప్పక విజయాన్ని సాధించవచ్చని అన్నారు. పీఎంఈజీపి, పీఎంఎఫ్ఎంఈ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం భారీ రాయితీలు, సబ్సిడీలు, రుణ సదుపాయాలు అందిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం 'వన్ ఫ్యామిలీ -- వన్ ఎంట్రప్రెన్యూర్' లక్ష్యంతో ప్రతి కుటుంబంలో కనీసం ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలని కృషి చేస్తున్నదన్నారు. వ్యాపార ఆలోచనలు కలిగిన వారికి అవసరమైన మార్గదర్శకత్వం, రుణాలు, మార్కెట్ అనుసంధానం వంటి సహాయ సహకారాలను ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని, అయితే వ్యాపార ప్రణాళిక రూపొందించి ముందడుగు వేయాల్సింది యువత, మహిళలేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అవకాశాలను అందిపుచ్చుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐసీసీ సౌత్ జోన్ ప్రెసిడెంట్ రామారావు, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ వి సురేష్ బాబు, నేషనల్ ఎస్సీ ఎస్టీ హబ్ ఏపీ తెలంగాణ జిఎం ఎస్ సురేష్, బీడీఎల్ డీజీఎం మెహర్ రత్నాకర్, ఎంఎస్ఎంఈ డిఐ చంద్రమౌళి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఆశావాహ వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు. వత్సరాలకు ఎదురయ్యే ఎలినినో ప్రభావాన్ని వర్షాభావ పరిస్థితులను సమిష్టిగా కలిసి ఎదుర్కోవాలని తెలియజేశారు. ప్రభుత్వం ఎలాంటి ప్రతికూలమైన పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందన్నారు. తక్కువ నీటితో పండే పంటలపై దృష్టి సారిస్తూ ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల తేమను నిల్వ ఉంచుకోవాలని రైతులతో అన్నారు. యూరియా డి.ఎ.పి మరియు కాంప్లెక్స్ ఎరువులను ప్రతి ఒక్క రైతు ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్స్ అనే యాప్ ద్వారా అందుబాటులో ఉన్న షాపులు లో ఆర్డర్ పెట్టుకొని క్యూఆర్ కోడ్ షాప్ యజమానికి అందించి, ఎరువులు కొనుగోలు చేయాలని తెలియజేసినారు. ఈ సందర్భంగా అనేక మంది రైతులు జాయింట్ డైరెక్టర్ తో ముచ్చటిస్తూ కేంద్ర ప్రభుత్వం ఎరువులు కొనుగోలు చేయుటకు ప్రత్యేకంగా యాప్ తయారు చేయడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ యాప్ రైతులకు చాలా దోహదకారిగా ఉంటుందన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న వ్యవసాయ శాఖకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రెండు జాతీయ రహదారుల్ని అనుసంధానిస్తూ, కొండవీడుకు నూతన రహదారి మార్గం ఏర్పాటు చేయండి



కేంద్ర ఉపరితల, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి శాసనసభ్యులు ప్రత్తిపాటి విజ్ఞప్తి

**నరసరావుపేట జూన్26 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** జాతీయ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి పుష్కలమైన అవకాశాలున్న, అత్యంత అనువైన చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రదేశమైన కొండవీడు కోట అభివృద్ధికి ఉపయోగపడే కీలకమైన రహదారి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, కేంద్ర ఉపరితల, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. ఎన్.హెచ్.ఏ.ఐ (చీనాూ×) ద్వారా వీలైనంత త్వరగా రహదారి నిర్మాణానికి సంబంధించిన పరిపాలనా అనుమతులు, నిధులు మంజూరు చేయాలని ప్రత్తిపాటి, కేంద్రమంత్రిని కోరారు. చిలకలూరిపేట-కొండవీడు-ఫిరంగిపురం మార్గంలో రూ.500 కోట్లతో నిర్మించ తలపెట్టిన 12 కి.మీ జాతీయ రహదారి పూర్తైతే పర్యాటకంతో పాటు.. వివిధ రంగాల అభివృద్ధి మెరుగుపడుతుందని ప్రత్తిపాటి, కేంద్ర రవాణా మంత్రికి విన్నవించారు. శు క్రవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి, టీడీపీ నాయకులు బొల్లినేని రామారావుతో కలిసి నాగపూర్ లోని ఆయన నివాసంలో కేంద్రమంత్రి గడ్కరీని కలిసి కొండవీడు కోట అభివృద్ధికి అత్యంత కీలకమైన రహదారి నిర్మాణ ప్రతిపాదనలను అందచేశారు. గతంలో నరసరావుపేట లోక్ సభ సభ్యులు (స్థానిక ఎంపీ) లావు శ్రీ కృష్ణ దేవరాయలు కూడా ఇదే ప్రతిపాదనను తమ దృష్టికి తీసుకొచ్చారని, ప్రజల ఆకాంక్షలు, సమస్య తీవ్రత దృష్ట్యా, మరోసారి పునః పరిశీలించాల్సిందిగా తాను కేంద్రమంత్రిని కోరినట్టు ఈ సందర్భంగా ప్రత్తిపాటి చెప్పారు. చౌడవరం (ఎన్.హెచ్-16), నుంచి ఫిరంగిపురం (ఎన్.హెచ్-544 ఇ) ను అనుసంధానిస్తూ కొండవీడు కోట మీదుగా 4 లైన్ల ప్రత్యేక రహదారి నిర్మాణంతో ప్రముఖ చారిత్రక ప్రాంత సందర్శనకు పర్యాటకుల తాకిడి పెరుగుతుందని కేంద్రమంత్రికి తెలియచేసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఈ రహదారి నిర్మాణంతో కొండవీడు పర్యాటకాభివృద్ధితో పాటు, నియోజకవర్గంలో వ్యవసాయ, వాణిజ్య రంగాలకు మేలు జరగడంతో పాటు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక, సౌకర్యవంతమైన సరికొత్త రహదారి మార్గం అందుబాటులోకి వస్తుందని గడ్కరీకి తాను అందచేసిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నట్టు ప్రత్తిపాటి తెలిపారు.

## మున్సిపల్ ఇంజనీర్ రవికుమార్ గుండెపోటుతో మృతి, అధికారుల నివాళి



**నరసరావుపేట జూన్26 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నరసరావుపేట మున్సిపల్ ఇంజనీర్ (ఎంఈ) రవికుమార్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆకస్మిక మరణం పట్ల మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తనతో పాటు మున్సిపల్ అధికారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రవికుమార్ గారి భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన అధికారులు, ఆయన మున్సిపల్ శాఖకు అందించిన సేవలను స్మరించుకున్నారు. విధి నిర్వహణలో ఆయన నిబద్ధత, కర్తవ్యపాలన ఆదర్శనీయమని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## నందిగామ రైతు బజార్‌లో బీన్స్ సెంచరీ.!

**నందిగామ జూన్26 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నందిగామ రైతు బజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. బీన్స్ కిలో రూ.100తో అత్యధిక ధర పలుకుతోంది. టమాటా రూ.28, వంకాయ రూ.34, బెండకాయ రూ.26, దొండకాయ రూ.20, బంగాళాదుంప రూ.25, క్యాబేజీ రూ.33, క్యారెట్ రూ.40, కాకర రూ.38, దోసకాయ రూ.16, ఉల్లిపాయ రూ.26కు విక్రయిస్తున్నారు. కూరగాయల ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ బీన్స్ ధర మాత్రం వినియోగదారులకు భారంగా మారింది.

## నందిగామ పాత బ స్టాండ్ వద్ద చెత్త కుప్పలు...




**నందిగామ జూన్26 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నందిగామ పాత బస్టాండ్ పరిసరాల్లో చెత్త కుప్పలు పేరుకుపోవడంతో స్థానికులు, ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన చెత్త బిన్ పక్కనే వ్యర్థాలను పడేస్తుండటంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే ప్రధాన ప్రాంతంలో పరిశుభ్రత కరువవడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారులు స్పందించి చెత్తను తొలగించి, శుభ్రం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వెంకటేష్ వైపు ఇద్దరు దర్శకుల చూపు



విక్టరీ వెంకటేష్ ప్రస్తుతం రెండు సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఒకటి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఆదర్శ కుటుంబం. ఇది అక్టోబర్ విడుదలకు రెడీ అవుతోంది. రిలీజ్ డేట్ ఫిక్స్ కాగానే ప్రమోషన్లు మొదలుపెడతారు. రెండోది అనిల్ రావిపూడి డైరెక్షన్ లో మొదలుపెట్టిన మల్టీస్టారర్. కళ్యాణ్ రామ్ మరో హీరో. కేవలం మూడు నెలల గ్యాప్ లోనే ఇవి థియేటర్లకు వచ్చేలా ఉన్నాయి. వీటి తర్వాత వెంకీ ఎవరికి కమిట్ మెంట్ ఇస్తారనేది సస్పెన్స్ గా ఉండిపోయింది. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం వెంకటేష్ కోసం ఇద్దరు దర్శకులు ప్రయత్నిస్తున్నారు. మొదటి పేరు వశిష్ఠ. విశ్వంభర కోసం ఆల్రెడీ మూడు సంవత్సరాలు లాకైపోయాడు. రిలీజ్ ఎప్పుడు ఉంటుందో ఇంకా తేలనే లేదు. విఎఫెక్స్ నాగ్ అశ్విన్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ గౌర హరి చూస్తున్నారనే ప్రచారం జోరుగా ఉన్నా వాటికి కూడా స్పందన లేదు. చిరు రికమండేషన్ తోనే వశిష్ఠ వెంకీని కలిసినట్టుగా ఒక టాక్ ఉంది. అదే నిజమైతే ఈ ఫాంటసీ దర్శకుడికి మంచి బ్రేక్ దొరికినట్టే. ఇక రెండో పేరు బాబీ కొల్లి. ప్రస్తుతం మెగాస్టార్ 158ని చకచకా పరుగులు పెట్టిస్తున్న ఈ దర్శకుడు సంక్రాంతి బరిలో దింపాలనే లక్ష్యంతో షెడ్యూల్స్ ప్లాన్ చేసుకున్నాడు. తను కూడా వెంకీని కలిశారట. వీళ్ళ కలయికలో గతంలో వెంకీ మామ వచ్చింది. బ్లాక్ బస్టర్ కాదు కానీ డీసెంట్ గానే ఆడింది. నాగచైతన్య అందులో నిజ జీవితంలోలా మేనల్లుడిగా నటించాడు. ఆ బాండింగ్ తోనే బాబీ కొల్లి వెంకటేష్ ని కలిసినట్టుగా తెలిసింది. స్టోరీ లైన్ మాత్రమే డిస్కషన్ జరిగిందట. ఇద్దరిలో ఎక్కువ అవకాశం వశిష్ఠకే ఉన్నట్టు సమాచారం, సురేష్ ప్రొడక్షన్స్, నల్లమలపు బుజ్జి సంయుక్త నిర్మాణంలో తెరకెక్కించేందుకు స్టేజి సిద్ధమైనట్టుగా తెలుస్తోంది. అధికారిక ప్రకటన ఇంకా ఇవ్వాల్సి ఉంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత ఏకంగా ఏడాదికి పైగా గ్యాప్ తీసుకున్న వెంకీ ఇప్పుడు స్పీడ్ పెంచుతున్నారు. వసిష్ఠ ఈసారి ఫాంటసీ జోలికి వెళ్లడం లేదంటున్నారు. యాక్షన్ టచ్ ఉన్న కమర్షియల్ ఎంటర్ టైనర్ వినిపించారని టాక్. అఫీషియలయ్యాక క్లారిటీ వస్తుంది.

# మంగళవారం కాదు మంగాపురం గెలవాలి



వచ్చే నెల 9 జయకృష్ణ ఘట్టమనేని డెబ్యూ మూవీ 'శ్రీనివాస మంగాపురం' విడుదలవుతోంది. మహేష్ బాబు ముఖ్యఅతిథిగా వచ్చే వారం ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయబోతున్నారు. స్వంత అన్నయ్య రమేష్ బాబు కొడుకు లాంచ్ కావడంతో మహేష్ ఏం మాట్లాడతాడోననే దాని మీద అభిమానులతో పాటు యూనిట్ వర్గాలు ఎదురు చూస్తున్నాయి. అశ్వినిదత్ లాంటి అగ్ర నిర్మాతలు ఈ ప్రాజెక్టు వెనుక ఉండటంతో రిలీజ్ పరంగా పెద్ద మద్దతు దక్కనుంది. బిజినెస్ ఇప్పటికే మొదలుపెట్టారు. దర్శకుడు అజయ్ భూపతి గత సినిమా 'మంగళవారం' విమర్శకుల ప్రశంసలతో పాటు డీసెంట్ సక్సెస్ అందుకుంది. మరీ రికార్డులు బద్దలు కొట్టలేదు కానీ కమర్షియల్ గా పే చేసింది. దీని కన్నా ముందు ఆయన చేసిన 'మహా సముద్రం' గాయాన్ని కొంతమేర మానిపోయేలా చేసింది. ప్రయోగాల వైపు ఎక్కువ మొగ్గు చూపే అజయ్ భూపతి ఈసారి మాస్ రూటు పట్టారు. ఎంత ప్రేమకథ అయినప్పటికీ శ్రీనివాస మంగాపురంలో కమర్షియల్ ఫ్లేవర్ కనిపిస్తోంది. ఇది కనక హిట్ అయితే అజయ్ భూపతి ఏకంగా మహేష్ బుక్స్ లో పాజిటివ్ గా ఉండిపోతారు. అలాని సినిమా ఇస్తారని కాదు. ఒక సాఫ్ట్ కార్నర్ వచ్చాక ఇంకా మెరుగైన అవకాశాలు వస్తాయి. రామ్ చరణ్ ని పూరి జగన్నాథ్, మహేష్ బాబు -- అల్లు అర్జున్ ని రాఘవేంద్రరావు విజయవంతంగా లాంచ్ చేశారు. ఇప్పుడు అజయ్ కూడా వాళ్ళలాగే జయకృష్ణకు హిట్ ఇస్తే రేంజ్ పెరుగుతుంది. సీనియర్ హీరోయిన్ రవీనాటాండన్ కూతురు రషా తదాని ఈ మూవీతో హీరోయిన్ గా పరిచయమవుతోంది. కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ఇందులో ప్రధాన పాత్ర పోషించడం మరో ప్రత్యేక విషయం. కన్నప్ప తప్ప గత కొన్నేళ్లుగా బయట సినిమాలు చేయని ఈ విలక్షణ నటుడిని ఇద్దరు మాత్రమే తమ కథలతో ఒప్పించారు. శ్రీకాంత్ ఓదెల ప్యారడైజ్ మొదటిది కాగా అజయ్ భూపతి శ్రీనివాసమంగాపురం రెండోది. గతంలో రమేష్ బాబుతో స్క్రీన్ పంచుకున్న మోహన్ బాబు ఇప్పుడు జయకృష్ణతోనూ స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. మంగళవారం కన్నా ఎక్కువగా మంగాపురంతో మెప్పించే బాధ్యత అజయ్ భూపతి మీద ఉంది.


# 'ఇడుపు కాయితం' మీద ఇంత చర్చా




నిన్న సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాస్ నిర్మాణంలో ఇడుపు కాయితం అనే కొత్త సినిమా ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. లోకేష్ కనగరాజ్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా చాలా మంది టాలీవుడ్ స్టార్ సెలబ్రిటీలు ఆకర్షణగా నిలిచారు. ప్రియదర్శి, నాగదుర్గ జంటగా నటిస్తున్న ఈ ఎంటర్ టైనర్ కు సుక్కు శిష్యుడు వంశీరెడ్డి దొండపాటి దర్శకత్వం వహిస్తున్నారు. కాన్సెప్ట్ లాంచ్ చాలా వెరైటీగా ప్లాన్ చేసి ఆకట్టుకున్నారు. ఇక్కడిదాకా బాగానే ఉంది కానీ టైటిల్ మీద రచ్చ మొదలయ్యింది. సోషల్ మీడియాలో ఈ ఇడుపు కాయితం మీద కొత్త డిస్కషన్ లేవనెత్తారు. అర్థం కానట్టు ఇలాంటి పేరు పెట్టారేమిటంటూ ఒకరు, ఒక ప్రాంతానికే పరిమితమయ్యేలా పాత మాండలికం పెట్టారంటూ మరొకరు, ఇలా రకరకాలుగా దాని గురించి ట్వీట్స్ చేయడం ఆరంభించారు. ఇడుపు కాయితం అంటే అనధికార విడాకులు. తెలంగాణలో ఈ పద్ధతి కొన్ని వర్గాల్లో ఉండేది. కోర్టు దాకా వెళ్లకుండా భార్యా భర్తలు పరస్పర అంగీకారంతో విడిపోయే పద్ధతి దశాబ్దాల క్రితంది. కాకపోతే పాటింపులో లేదు. అయినా దీని మీద ఇంత అభ్యంతర పెట్టేందుకు ఏముందో అంతు చిక్కని విషయం. ఇడుపు కాయితంని విమర్శించడం కానీ ఎగతాళి చేయడం కానీ సినిమాలో చేసి ఉండరు. అలాంటిది ఏదైనా ఉంటే కనీసం ట్రైలర్ వచ్చేదాకా అయినా ఆగాలి. అంతే కానీ ఒక పోస్టర్ ని ఆధారంగా చేసుకుని చర్చ లేవనెత్తడం సబబు కాదు. అయినా ఇది ఒకందుకు మంచిదే. షూటింగ్ స్టార్ట్ అయిన రోజే మూవీ గురించి పది మందికి తెలుస్తుంది. ఆ రకంగా ప్లస్ అనే అనుకోవాలి. బలగం, కోర్ట్ తరహాలో ప్రియదర్శికి ఇది మంచి బ్రేక్ అవుతుందనే నమ్మకం టీమ్ లో ఉంది. తను ఈ మధ్య వరస ఫ్లాపుల్లో ఉన్నాడు. సుయోధన లాంటివి కనీసం జనం దృష్టిలో పడకుండానే థియేటర్ల నుంచి మాయమైపోయాయి. అందుకే ఈసారి జాగ్రత్తగా కథలు ఎంచుకుంటున్నాడని తెలిసింది. ఇక హీరోయిన్ నాగదుర్గ గురించి బన్నీ వాస్ చాలా ప్రత్యేకంగా చెప్పారంటే నమ్మకం పెట్టుకోవచ్చు. మొత్తానికి ఇడుపు కాయితం మీద బాగానే ఫోకస్ పడ్డట్టు అయ్యింది.




# జైలర్ 2 ఎప్పుడు వస్తాడయ్యా



రజనీకాంత్ హీరోగా గత పదేళ్లలో వచ్చిన బెస్ట్ మూవీ ఏదంటే ఠక్కున గుర్తొచ్చే పేరు జైలర్ ఒక్కటే. కమర్షియల్ గా భారీ విజయం అందుకోవడమే కాదు ఇమేజ్ తగ్గిపోయిన తెలుగు మార్కెట్ లోనూ ఆయనకు డబ్బులు తీసుకొచ్చింది. దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ స్టార్ లీగ్ లోకి వెళ్ళిపోయాడు. అందుకే జైలర్ 2 మీద ప్రకటన స్టేజి నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. సుదీర్ఘ కాలంగా నిర్మాణంలో ఉన్న ఈ యాక్షన్ థ్రిల్లర్ విడుదల ఇప్పటిదాకా అయోమయంలోనే ఉంది. చెన్నై వర్గాల కథనం ప్రకారం జైలర్ 2 దసరా పండగను టార్గెట్ చేసుకుంటోందట. అక్టోబర్ 17 రిలీజ్ చేయడానికి గల సాధ్యాసాధ్యాలను పరిశీలించే పనిలో సన్ పిక్చర్స్ బిజీగా ఉన్నట్టు సమాచారం. నిజానికి అది మంచి స్లాట్. ఎందుకంటే చెప్పుకోదగ్గ పెద్ద మూవీ ఇప్పటికైతే షెడ్యూల్ కాలేదు. బాలకృష్ణ 111, చిరంజీవి విశ్వంభర అంటున్నారు కానీ ఇంకా వాటి సంగతి తేలలేదు. సాయి దుర్గ తేజ్ సంబరాల ఏటిగట్టు కూడా టాక్ లో ఉంది కానీ ఎప్పుడు ఫైనల్ అవుతుందో క్లారిటీ లేదు. జైలర్ 2కి క్యామియోల విషయంలో చాలా ఆటుపోట్లు ఎదురయ్యాయి. బాలకృష్ణ, షారుఖ్ ఖాన్ నో చెప్పాక హృతిక్ రోషన్ ని తీసుకొచ్చారు. శివరాజ్ కుమార్, మోహన్ లాల్ అయినా ఉన్నారో లేదో టీమ్ చెప్పడం లేదు. వీటికి చాలా సమయం వృథా అయ్యింది. రజని డేట్లు కూడా వేస్టయ్యాయి. ఇప్పుడు అంతా సర్దుకుంటోంది కాబట్టి వీలైనంత త్వరగా అభిమానులకు శుభవార్త చెప్పాలని బయ్యర్ వర్గాలు కోరుకుంటున్నాయి. ఇంకా బిజినెస్ ప్రారంభం కాలేదు.



# బిజినెస్ న్యూస్



## ఆసియా మార్కెట్ల భారీ పతనం.. ఎందుకీ బ్లడ్‌బాత్?



ఆసియా స్టాక్ మార్కెట్లు నేడు భారీగా కుప్పకూలాయి. అమెరికా మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో భారీగా పతనమయ్యాయి. దక్షిణ కొరియా బెంచ్ మార్కెట్ ఇండెక్స్ కోస్పీ ఏకంగా 8 శాతం మేర పతనం కాగా.. జపాన్‌కు చెందిన నిక్కీ 5 శాతం మేర క్షీణించింది. టెక్ స్టాక్స్‌లో అమ్మకాలు ఈ పతనానికి కారణమయ్యాయి. నేడు మన మార్కెట్‌లకు సెలవు కావడం గమనార్హం. గిఫ్ట్ నిఫ్టీ మాత్రం శుక్రవారం ఉదయం 100 పాయింట్ల మేర క్షీణించింది. శుక్రవారం నాటి ట్రేడింగ్ సెషనల్‌లో కోస్పీ దాదాపు 8.2 శాతం మేర పతనమైంది. దీంతో ట్రేడింగ్‌ను 20 నిమిషాల పాటు నిలిపివేశారు. అటు జపాన్ నిక్కీ సైతం 5 శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 2.4 శాతం, చైనా బ్లూచిప్ సీఎస్ఐ300 ఇండెక్స్ 2.9 శాతం, షాంఘై కాంపోజిట్ సైతం 2 శాతం మేర క్షీణించాయి. జూన్ 23న కూడా ఇదే తరహాలో ఆసియా మార్కెట్‌లో అమ్మకాలు కనిపించాయి. నేడు మళ్లీ అదే స్థాయిలో మార్కెట్లు పడిపోయాయి.

కారణం ఏంటి?

మెమొరీ, స్టోరేజీ చిప్‌ల ధరల కారణంగా యాపిల్ తన ఐప్యాడ్, మ్యాక్‌బుక్ ధరలను భారీగా పెంచిన సంగతి తెలిసిందే. దీంతో ఏఐ మౌలిక వసతుల కల్పనపై చేస్తున్న ఖర్చు, పెరుగుతున్న సెమీ కండక్టర్ల ధరలు బిగ్ టెక్ కంపెనీలనూ వదలడం లేదన్న సంకేతాలను పంపింది. దీంతో యాపిల్ షేరు విలువ నిన్న ఒక్కరోజే 6.1 శాతం మేర క్షీణించింది. 25 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ ఆవిరైంది. ఎన్విడియా, మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్ షేర్లు కూడా పతనమయ్యాయి. ఈ ఉదంతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మౌలిక సదుపాయాల కోసం భారీగా అప్పులు చేసి పెడుతున్న పెట్టుబడులు దీర్ఘకాలంలో స్థిరంగా కొనసాగుతాయా లేదా అనే అనుమానాలను ఇన్వెస్టర్లలో నెలకొల్పింది. ఏఐ పెట్టుబడులపై ఆలోచనలో పడేసింది. ఈ క్రమంలోనే చైనాకు చెందిన సీఎస్ఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇండెక్స్ 5 శాతం, సీఎస్ఐ 5జీ కమ్యూనికేషన్ ఇండెక్స్ 6.3 శాతం, హాంగ్ సెంగ్ టెక్ ఇండెక్స్ 3.3 శాతం చొప్పున క్షీణించాయి.

## పెయిడ్ సర్వీస్‌గా వాట్సప్ ప్లస్



వాట్సప్ వినియోగదారుల కోసం మెటా సంస్థ 'వాట్సప్ ప్లస్' పేరిట పెయిడ్ సర్వీసెస్‌ను అందుబాటులోకి తెచ్చింది. నెలకు రూ.79తో ఈ సేవలు పొందొచ్చు. మొదటి నెల రోజులు ఉచితంగా ట్రై చేయొచ్చు కూడా. 'వాట్సప్ ప్లస్' కోసం ఇప్పటికే ఉన్న యాప్ సెటింగ్స్‌లోకి వెళ్లి సబ్‌స్క్రిప్షన్స్ విభాగాన్ని ఎంపిక చేసుకోవాలి. అక్కడ 'వాట్సప్ ప్లస్' కనిపిస్తుంది. అప్‌గ్రేడ్ యువర్ మెసేజింగ్ ఎక్స్‌పీరియన్స్‌పై క్లిక్ చేస్తే తొలుత నెల రోజుల పాటు ఫ్రీ ట్రయల్.. ఆ తర్వాత పెయిడ్ సర్వీసెస్ పొందొచ్చు. అదనపు ప్రయోజనాలివే..: ప్రస్తుతం వాట్సప్‌లో 3 చాట్‌ల వరకే పిన్ చేసుకునే అవకాశముంది. వాట్సప్ ప్లస్‌లో 20 చాట్‌ల వరకూ పిన్ చేసుకోవచ్చు. వేల మెసేజ్‌లు వచ్చినా సరే.. మనకు కావాల్సిన ముఖ్యమైన 20 చాట్స్ స్క్రీన్‌పై టాప్‌లో కనిపిస్తాయి. హోమ్ స్క్రీన్‌పై ఉండే వాట్సప్ లోగో గ్రీన్ కలర్‌కు బదులుగా నచ్చిన రంగులోకి మార్చుకోవచ్చు. చాట్ లోపల ఉండే టెక్ట్స్ బబుల్స్, మెసేజ్ టిక్స్, బ్యాక్‌గ్రౌండ్ వాల్‌పేపర్స్ అన్నీ మనం ఎంపిక చేసుకునే థీమ్ రంగులోకి మారిపోతాయి. రాయల్ పర్పుల్, వెల్వెట్ రెడ్, సైబర్ పంక్ బ్లూ లాంటి ప్రీమియం కలర్స్ దీనిలో అందుబాటులో ఉంటాయి చాట్ లిస్ట్‌ను అప్‌గ్రేడ్, కస్టమ్ లిస్ట్ క్రియేట్ చేసుకోవడం, కావాల్సిన థీమ్, రింగ్‌టోన్, నోటిఫికేషన్ టోన్ సెట్ చేసుకోవచ్చు. యానిమేషన్‌తో కూడిన ప్రత్యేక స్టిక్కర్లు పంపించొచ్చు. ప్రత్యేక రింగ్‌టోన్‌లు పొందొచ్చు. సేవలు వద్దనుకునేవారు.. ఎప్పుడైనా సబ్‌స్క్రిప్షన్ రద్దు చేసుకోవచ్చు.

## ఫోక్స్‌వ్యాగన్‌లో లక్ష మంది ఉద్యోగులకు ఉద్వాసన?



జర్మనీ కార్ల తయారీ దిగ్గజం ఫోక్స్‌వ్యాగన్ ) భారీ మార్పులకు సిద్ధమవుతోంది. భారీ సంఖ్యలో ఉద్యోగులను ఇంటికి పంపించడంతో పాటు, నాలుగు ప్లాంట్లను సైతం మూసివేయాలని కంపెనీ సీఈవో ఒలివర్ బ్లూమ్ ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ మేరకు మేనేజర్ మ్యాగజైన్ ఓ కథనం ప్రచురించింది. ఈ ప్రణాళికలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు లక్ష ఉద్యోగాలను తొలగించాలని కంపెనీ చూస్తోంది. అంటే మొత్తం ఉద్యోగుల్లో ఇది దాదాపు 15 శాతానికి సమానం. ప్రస్తుతం ఫోక్స్ వ్యాగన్ గ్రూప్‌లో దాదాపు 6.67 లక్షల మంది పనిచేస్తున్నారు. ఒక్క జర్మనీలోనే 43 శాతం మంది పనిచేస్తున్నారు. ఒలివ్ బ్లూమ్ '2030 గ్రూప్ టార్గెట్ పిక్చర్' ప్రణాళికలో ఈ ఉద్యోగ కోతలు భాగమని సదరు మ్యాగజైన్ పేర్కొంది. ఇటీవల ఎగ్జిక్యూటివ్ బోర్డు మీటింగ్‌లో ఈ ప్రతిపాదనలు ఉంచగా.. వచ్చే నెల జరిగే సూపర్‌వైజరీ బోర్డులోనూ ఈ ప్రతిపాదనలపై చర్చించనున్నారు. భారీగా ఉద్యోగ కోతలతో పాటు జర్మనీలోని హానోవర్, జ్వికావ్, ఎమ్డెన్, ఆడికి చెందిన నెక్సార్సల్మ్ ప్లాంట్లలో ఉత్పత్తిని నిలిపివేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఐదేళ్లలో పెట్టుబడుల ప్రణాళికలను సైతం 15 శాతం కుదించాలన్నది సీఈవో ప్రణాళిక. ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి అయ్యే భారీ ఖర్చులు, చైనా నుంచి ఎదురవుతున్న తీవ్రమైన పోటీ, అంతర్జాతీయ టారిఫ్‌ల ఒత్తిళ్లను తట్టుకోవడానికి ఈ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ప్రతిపాదనలపై స్పందించిన ఫోక్స్‌వ్యాగన్ వర్క్స్ కౌన్సిల్, జర్మనీకి చెందిన ఐజీ మెటల్ యూనియన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశాయి. యాజమాన్యం ఇలాంటి చర్యలకు పాల్పడితే తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించాయి. కాగా, ఫోక్స్‌వ్యాగన్ 50 వేల మందిని తొలగించాలని ప్రస్తుతం ప్రణాళికగా పెట్టుకుంది. దశాబ్దం పాటు ఏ ఒక్క ప్లాంటూ మూసివేయబోమంటూ 2024 కార్మిక సంఘాలతో ఒప్పందం చేసుకుంది. తాజా ప్రణాళిక అందుకు పూర్తి విరుద్ధంగా ఉండడంతో కార్మిక సంఘాల నుంచి భారీ స్థాయిలో వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. ఫోక్స్‌వ్యాగన్ సంస్థ ఫోక్స్‌వ్యాగన్, ఆడి, పోర్షే, లాంబోర్గిని, బెంట్లీ వంటి పాసింజర్ వాహనాలతో పాటు, స్కానియా, డుకాటీ వంటి కమర్షియల్, టూవీలర్ ఆటోమొబైల్ బ్రాండ్లను నిర్వహిస్తోంది.

## భారత్‌లో కొత్త మోటార్‌సైకిళ్ల తయారీ!



అమెరికాకు చెందిన ప్రీమియం బైక్ తయారీ సంస్థ హార్లే డేవిడ్‌సన్, భారతీయ ద్విచక్ర వాహన దిగ్గజం హీరో మోటోకార్ప్ తమ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి. ఇరు సంస్థలు కలిసి ఎంట్రీ లెవల్ పెర్ఫార్మెన్స్ మోటార్‌సైకిళ్లు, క్రూయిజర్ మోడళ్లను సంయుక్తంగా అభివృద్ధి చేయనున్నాయి. వీటిని భారతదేశంలోనే తయారు చేస్తారు. ఇక్కడి నుండి అంతర్జాతీయంగా, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు ఎగుమతి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. హార్లే 'బ్యాక్ టు బ్రిక్స్' వ్యూహం 2019 నుంచి 2025 మధ్య కాలంలో హార్లే డేవిడ్‌సన్ అంతర్జాతీయ రిటైల్ విక్రయాలు 40 శాతం తగ్గాయి. దీంతో కంపెనీ మార్జిన్లు 18% దెబ్బతిన్నాయి. డీలర్ల లాభాలు ఏకంగా 80% మేర క్షీణించాయి. ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు 'బ్యాక్ టు బ్రిక్స్' పేరుతో కొత్త వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుత ప్లాట్‌ఫారమ్‌ల ఆధారంగా రాబోయే మూడేళ్లలో 20 కొత్త మోడళ్లు, వేరియంట్లను మార్కెట్లోకి తీసుకురావాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా ప్రీమియం విభాగంలో మరింత విస్తృతంగా వినియోగదారులను చేరుకోవాలని కంపెనీ భావిస్తోంది.

వ్యూహాత్మకంగా భారత్‌లోకి రీఎంట్రీ

హార్లే డేవిడ్‌సన్ 2011లో హర్యానాలోని బావల్‌లో ప్లాంట్ ఏర్పాటు చేసింది. నష్టాల కారణంగా 2019లో భారత్‌లో తయారీ కార్యకలాపాలను నిలిపివేసింది. తర్వాత 2020లో హీరో మోటోకార్ప్‌తో లైసెన్సింగ్, పంపిణీ ఒప్పందం కుదుర్చుకుంది. డీల్‌లో భాగంగా మోటార్‌సైకిళ్ల విక్రయం, సర?వసింగ్‌తో పాటు సంయుక్తంగా కొత్త మోడళ్ల రూపకల్పన, తయారీ చేపట్టాలని నిర్ణయించారు. ఈ భాగస్వామ్యంలో తొలి ఉత్పత్తిగా వచి?చన హెచ్‌డీ ఎక్స్440 ఎక్స్‌షోరూమ్ ధర రూ.2.35 లక్షల నుంచి ప్రారంభమవుతోంది. ఇదే ప్లాట్‌ఫారమ్‌పై హీరో మావ్రిక్ పేరుతో మరో మోడల్‌ను విక్రయిస్తోంది. ఇప్పుడు ఈ భాగస్వామ్యం అంతర్జాతీయ ఎగుమతుల దిశగా కీలక అడుగులు వేస్తోంది. వ్యాపారణ విస్తరణ వ్యూహంపై హార్లే డేవిడ్‌సన్ స్పందిస్తూ.. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో తమ బ్రాండ్ విస్తరణకు హీరో మోటోకార్ప్ కీలక భాగస్వామి అని పేర్కొంది. అయితే కొత్త ఉత్పత్తులపై పూర్తి వివరాలను వెల్లడించలేదు. మరోవైపు హీరో మోటోకార్ప్ సీఈఓ హర్షవర్ధన్ చితాలే మాట్లాడుతూ, ఈ ఏడాది మరిన్ని హార్లే బ్రాండెడ్ మోటార్‌సైకిళ్లు విడుదలవుతాయని ధృవీకరించారు. గ్లోబల్ మార్కెట్లలో అనుకూలత ఉంటే భారత్‌లో తయారైన మోడళ్లను ఇతర దేశాల్లో విక్రయించే నిర్ణయం పూర్తిగా హార్లే--డేవిడ్‌సన్‌దేనని స్పష్టం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎక్స్440, హీరో మావ్రిక్ మోడళ్లు కలిపి దేశంలో 14,375 యూనిట్లు అమ్ముడయ్యాయి.

## టీటీడీకి రూ.45 లక్షలు విరాళం



**తిరుమల, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** హైదరాబాద్ కు చెందిన సాయి బాలాజీ డెవెలపర్స్ సంస్థ శుక్రవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.45 లక్షలు విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ భాగస్వామి ఆకుల రవి కుమార్ తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు.




## ముక్కంటి సేవలో సినీ నటి కీర్తి సురేష్



**శ్రీకాళహస్తి, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమా నిత్య రాహు కేతు దోష నివారణ పూజలను సినీ నటి కీర్తి సురేష్ కుటుంబ సభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు. శుక్రవారం సహస్ర లింగం వద్ద 5 వేల రూపాయల ప్రత్యేక రాహు కేతు కాల సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ బికె వెంకటేశులు బోర్డు సభ్యులు స్వాగతం పలికారు తరువాత స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్ర పటం తీర్ధ ప్రసాదాలు ఆలయ ఇఓ బికె వెంకటేశులు ఆమె కు అందజేశారు.

## రాహుకాల అభిషేకానికి విశేష స్పందన



**చౌడేపల్లి, జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారికి నిర్వహించిన రాహుకాల అభిషేకానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది ఉదయాన్నే అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు విశేష అభిషేకము అలంకరణ రావించారు అనంతరం భక్తులు అమ్మవారి దక్షిణ కోసం బాలురు తీరారు రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అమ్మవారికి వివిధ జలాలతో అభిషేకించారు ఈ విధంగా చేయడం వల్ల దంపతులతో పాటు లోకం సుభిక్షంగా ఉంటుందని భక్తుల నమ్మకం వివిధ ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి రాహుకాల అభిషేకాన్ని తిలకించి అమ్మవారిని దర్శించుకున్నారు పాత కళ్యాణ కట్ట వద్ద ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## మహతిలో 'శ్రీకృష్ణదేవరాయ కళాదర్బార్' నృత్య పోటీలు ప్రారంభం



**తిరుపతి,జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తిరుపతి మహతి కళాక్షేత్రంలో శ్రీ కృష్ణదేవరాయ కళాదర్బార్ నృత్య పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలను ప్రముఖ బిజేపీ నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో మహతి ఆడిటోరియంలో ప్రతినిత్యం అనేక సాంస్కృతిక ఆధ్యాత్మిక పౌరాణిక ప్రదర్శనలతో అంతరించిపోతున్న మన సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాల వారికి అందించాలనే లక్ష్యంతో వ్యయప్రయాసలకు ఓర్చి అనేక సంవత్సరాలుగా విజయవంతంగా నడిపిస్తున్న రాయలసీమ రంగస్థలి కార్యదర్శి కే ఎన్ రాజా చైర్మన్ గుండాల గోపీనాథ్ ఇతర కమిటీ సభ్యులను అభినందించారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిన్నారుల అద్భుత నృత్య ప్రదర్శనలతో నగర ప్రజలను, కళాభిమానులను అలరిస్తున్నారని,తిరుమల శ్రీ వారు పద్మావతి అమ్మవారి ఆశీస్సులతో చిన్నారులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీకృష్ణదేవరాయ కళా దర్బార్ మూడు రోజుల కార్యక్రమాలలో నగర ప్రజలంతా పాల్గొని కళాకారులను ప్రోత్సహించి, విజయవంతం చేయాలని నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి వ్యవస్థాపక కార్యదర్శి కే ఎన్ రాజా,చైర్మన్ గుండాల గోపీనాథ్, గౌరవ కార్యదర్శి కస్పా పద్మనాభం,సభ్యులు డాక్టర్ సోము ఉమాపతి, బండారి భాస్కర్ రెడ్డి,ఆర్ ఎం ఎస్ భాస్కర్,సిద్ధేంద్ర శర్మ,ఆమూరు సుబ్రహ్మణ్యం, చంద్రబాబు నాయుడు,కన్నప్ప గారి కేశవులు, విగ్రహాల కళ్యాణి, మునేంద్ర రెడ్డి, ఆముదాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ దోపిడిని అరికట్టాలి

### -కాంగ్రెస్ నేతల డిమాండ్

**తిరుపతి,జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** దేశంలో ప్రత్యేకించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి కార్పొరేట్ విద్యాసంస్థలు బుక్స్ , స్కూల్ ఫీజుల రూపంలో లక్షలాది రూపాయలు దోచేసుకుంటున్నారని దీనిపై కేంద్ర , రాష్ట్ర విద్యాశాఖ మంత్రులు స్పందించకపోవడం బాధాకరమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బాలగురవం బాబు,చిట్టిబాబు,తమటం వెంకట నరసింహులు, ఐరాల లోకేష్ రెడ్డి,ఎన్ఎస్‌యూఐ నాయకుడు శివబాలాజీ ఆరోపించారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష ప్రశ్నా పత్రాల లీకేజ్ ఓ పెద్ద స్కాం అని పున:పరీక్షకు కేంద్రం తీసుకున్న నిర్ణయం లక్షలాది మంది విద్యార్థులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. నైతిక బాధ్యత వహించి కేంద్ర,ఏపి రాష్ట్ర విద్యాశాఖ మంత్రులు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్‌డిఏ,కూటమి పాలనలో విద్యారంగం నిర్వీర్యమైపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి మంగళం పాడేశారని ఆయన దుయ్యబట్టారు. విద్యార్థులు, యువత,నిరుద్యోగుల సమస్యలపై ఇప్పటికే తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఉద్యమ కార్యాచరణ ప్రారంభించారని ఆయన స్ఫూర్తి తో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని వారు చెప్పారు. కాంగ్రెస్ పేదల పక్షపాతి అని గత చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ఎన్నో పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నాయని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో విద్యార్థులకు,యువతకు నారా లోకేష్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదని,కార్పొరేట్ విద్యాసంస్థలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు విమర్శించారు.

# ప్రజా భద్రత మరింత బలోపేతం కావాలి

### - క్యాంటీన్, గ్రౌండ్ గేట్, కాంపౌండ్ వాల్ నిర్మాణాల భూమిపూజలో పాల్గొన్న డిజిపి

### -జిల్లాలో శాంతిభద్రతలు, నేర నియంత్రణ,సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌పై సమీక్ష





**తిరుపతి,జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తా, శాంతిభద్రతల విభాగం అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మధుసూదన్ రెడ్డి లు శుక్రవారంతిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో పోలీస్ సంక్షేమానికి సంబంధించిన పలు మౌలిక వసతుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పోలీస్ వెల్ఫేర్ క్యాంటీన్, ప్రధాన ప్రవేశ ద్వారం (గ్రౌండ్ గేట్), కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీసింగ్, శాంతిభద్రతలు, నేర నియంత్రణ, ప్రజా భద్రత, పోలీస్ సంక్షేమం తదితర అంశాలపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, జిల్లాలో అమలవుతున్న పరిపాలనా చర్యలు, పోలీసింగ్ విధానాలు, శాంతి భద్రతల పరిరక్షణకు చేపడుతున్న చర్యలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణ, ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా జరుగుతున్న పర్యవేక్షణ, సీసీ కెమెరాల వినియోగం, పటిష్ట నైట్ బీట్ వ్యవస్థ, ఇంటిగ్రేటెడ్ పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై డీజీపీ సమీక్షించారు. ప్రజా భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు జిల్లాలో డ్రోన్ సాంకేతికతను నేర నియంత్రణ, జనసమ్మర్ధ నిర్వహణ, ప్రత్యేక ఆపరేషన్లలో సమర్ధవంతంగా వినియోగి స్తున్న విధానాన్ని వివరించారు. అదేవిధంగా మాదకద్రవ్యాల నిర్మూల నకు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ప్రతి సబ్ డివిజన్ పరిధిలో సర్కిల్ వారీగా నిరంతర డ్రగ్స్, గంజాయి నిరోధక తనిఖీలు, అవగా హన కార్యక్రమాలు, డ్రగ్ టెస్టింగ్ నిర్వహిస్తూ యువతను మాదకద్ర వ్యాల బారిన పడకుండా తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌తో కలిసి నిర్వహించిన రహదారి భద్రత బస్సు యాత్ర, ప్రమాదాలకు గురయ్యే (బ్లాక్ స్పాట్స్) ప్రాంతాల గుర్తింపు, ప్రమాదాల నివారణకు చేపట్టిన చర్యలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను వివరించారు. మహిళల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, శక్తి టీమ్ ద్వారా మహిళలకు తక్షణ స్పందన, అవగాహన కార్యక్రమాలు, భద్రతా చర్యలు సమర్థవంతంగా అమలవుతున్నాయని వివరించారు. సైబర్ నేరాల నియంత్రణలో తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన సైబర్ అండ్ సోషల్ మీడి యా మానిటరింగ్ వ్యవస్థ చురుకుగా పనిచేస్తోందని డీజీపీ ప్రశంసిం చారు. అలాగే యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా నిరంతర డ్రగ్ టెస్టింగ్, ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని సన్మార్గంలో నడిపించే దిశగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ చేపడు తున్న చర్యలను అభినందించారు. జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్ర తల పరిరక్షణ, సాంకేతిక ఆధారిత ఆధునిక పోలీసింగ్, పోలీస్ సంక్షేమం, ప్రజా సేవల మెరుగుదల దిశగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలను డీజీపీ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### -ప్రతి ఇంటికి వెళ్లి 2002 ఓటర్ల జాబితాతో సరిపోల్చి ఎన్రోల్మెంట్ ఫారాలు అందజేయాలి -జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి,జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఎస్ఐఆర్ లో భాగంగా ఓటర్ల నమోదు, ధృవీకరణ ప్రక్రియలో కచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ .వెంకటేశ్వర్ తెలిపారు శుక్రవారం ఉదయం తిరుపతి ఆటో నగర్, రూరల్ మండలం తిరుచానూరు శంకర్ నాయుడు కాలనీ ముత్యాలమ్మ గుడి వీధి లో, వసుంధర నగర్ లో విస్తృతంగా పర్యటించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేసి జిల్లాలో నమోదు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరించడంతో పాటు ఎన్రోల్మెంట్ ఫారాలను తప్పనిసరిగా అందజేసి వాళ్లకు అర్థమయ్యేలా వివరించి ఫారాలను పూరించడంలో సహకరించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న సర్ ప్రక్రియ పురోగతిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.



ఈ సందర్భంగా ఓటర్లకు స్వయంగా ఎన్రోల్మెంట్ ఫారాలను అందజేశారు. 2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుతం ఆ గృహాల్లో నివసిస్తున్న ఓటర్ల వివరాలను సరిపోల్చాలని కలెక్టర్ సూచించారు. జాబితాలో ఉన్న వ్యక్తులు ఆ ఇంటిలో లేకపోతే వారు ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారో గుర్తించి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఓటర్ల నమోదు, ధృవీకరణ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి రూరల్ తహసిల్దార్ జనార్దన్ రాజు, బి ఎల్ ఏ లు బి ఎల్ వోలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ తిరుపతి అర్బన్ మండలం ఆటోనగర్లో పర్యటించి అక్కడ జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి , సిబ్బందితో కలిసి పరిశీలించారు. పట్టణ పరిధిలో సర్ ప్రక్రియ పరిశీలన సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలో సరఫరా అవుతున్న త్రాగునీరు సక్రమంగా వస్తుందా, పింఛను ఒకటో తేదీ అందుతుందా అని ఆరా తీశారు, డ్రైనేజీ నీ పరిశీలించి సక్రమంగా క్లీన్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ ఉప కమిషనర్ అమరయ్య, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, ఎలక్షన్ డి టి సుధాకర్ నాయక్ రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రయోజనాలపై ప్రస్తావన ఏదీ?

### -నీటి ప్రాజెక్టులపై మూడు రాష్ట్రాల సమావేశంలో సీఎం వైఖరి గర్హనీయం

**తిరుపతి,జూన్ 26 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తుంగభద్ర నీటి జలాల వినియో గంపై ఇటీవల జరిగిన ఆంధ్ర, తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమం త్రుల సమావేశంలో ఏపి రాష్ట్ర ప్రయోజనాల గురించి సీఎం చంద్రబాబు నాయుడు సరైన వాదన వినిపించ లేకపోయారని అసలు సంగతులు మాట్లాడకుండా జాతీయ నదుల అనుసంధానం గురించి అసందర్భ ప్రసంగం చేశారుని మేధావుల ఫోరం అధ్యక్షుడు ఎం పురుషోత్తం రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఆయన మాట్లాడుతూ తుంగభద్ర రాయలసీమకు ఉన్న సంబంధం, రాయల సీమకు తుంగభద్ర జలాల ఆవశ్యకతను సీఎం ప్రస్తావించకపోవడం విచారకరమని అన్నారు. ఈ కారణంగా తుంగభద్ర జలాలపై ఏపి కి ప్రత్యేక శ్రద్ధ లేదన్న సంకేతాలను తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలకు సంకేతాలు




పంపినట్లైందని ఆయన అభిప్రాయపడ్డారు తుంగభద్ర,పెన్నా నదులకు సంబంధించి 60 ఏళ్ల క్రితమే కెసి కెనాల్ ద్వారా డచ్ కంపెనీ వారు జాతీయ నదుల అనుసంధానం చేసిన సంగతిని మరచి చంద్రబాబు నాయుడు జాతీయ నదుల అనుసం ధానం మొట్టమొదటి సారిగా ప్రారంభించాలని కోరడం వింతగా ఉందన్నారు. అదే సందర్భంలో పోతిరెడ్డిపాడు, బనకచర్ల అనుసంధానం కూడా జరిగిందన్నారు. ఆ స్ఫూర్తితో జాతీయ నదుల అనుసంధానం చేయాలని సీఎం కేంద్ర ప్రభుత్వాన్ని కోరి ఉంటే బాగుండేదని పురుషోత్తం రెడ్డి అభిప్రాయపడ్డారు. తుంగభద్ర,కెసి కెనాల్ నుంచి బచావత్ ట్రిబ్యునల్ నివేదిక ద్వారా అలాగే కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ సుమారు 100 టిఎంసిల నికర జలాలను వాడుకునే అవకాశం ఉంది. ఆ మేరకు గుండ్రేవుల,ఎస్ఎస్‌బి,ఎల్ఎల్‌సి ల నుంచి కెసి కెనాల్‌కు నీటిని తీసుకోవడానికి తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉంది. అందుకు పొరుగు రాష్ట్రాలతో ఉన్న సమస్యల గురించి సమావేశంలో సీఎం గట్టిగా మాట్లాడి ఉంటే బాగుండేదని పురుషోత్తం రెడ్డి అభి ప్రాయంవ డ్డారు. కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రు లు తమ రాష్ట్రాల ప్రయోజనాలను ప్రధానంగా ప్రస్తావిస్తే మన సీఎం మాత్రం తుంగభద్ర గురించి మాట్లాడకుండా జాతీయ నదుల అనుసంధానం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from D.No. 19-9-3A/1, Jayanagar, Ramanuja Circle, Tirupati - 517501 and Printed at SKYLINE Press, D.No. 19-9-3A/1, Jaya Nagar, Tirupati- 517501, Associate Editor: K. Neeraja, Ph:0877-2239899, email : netimanadesamdailytpt@gmail.com; Postal Reg. No TRP/139/2025-2027